IYYALATELANGANA

# ఇయ్యాల తెలంగాణ

మన భాష – మన యాస

iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana

హైదరాబాద్ మంగళవారం 10-02-2026 సంపుటి :10 సంచిక :217 పేజీలు 8 వెల. రూ॥ 4 /-


# జీవితంలో ఏదీ సులువుగా ఉండదు..

### పరీక్షా పే చర్చలో విద్యార్థులతో మోదీ



న్యూఢిల్లీ:సాంకేతికత మనం పనిచేసే విధానాన్ని మారుస్తుందని, దాన్ని అర్థం చేసుకుని అవసరానికి తగినట్లుగా వినియోగించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. అంతేగానీ సాంకేతికతే మిమ్మల్ని బానిసలుగా మార్చుకునే పరిస్థితికి వెళ్లొద్దని సూచించారు. 'పరీక్షా పే చర్చ ' రెండో ఎడిషన్‌లో భాగంగా పలువురు విద్యార్థులతో ప్రధాని మాట్లాడారు.ఈ సందర్భంగా కెరీర్ పురోగతికి సంబంధించి వారికి విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు వెలిబుచ్చిన సందేహాలకు సమధానాలు ఇచ్చారు. క్రమశిక్షణ, ప్రేరణ ఈ రెండింటిలో ఏది ముఖ్యం..? అన్న ప్రశ్నకు.. ఆ రెండింటినీ పోల్చకూడదని అన్నారు. ఎంత స్ఫూర్తి పొందినా ఆచరణలో క్రమశిక్షణ లేకపోతే సత్ఫలితాలు పొందలేరని అన్నారు. సమయపాలన, స్థిరత్వం, స్వీయ క్రమశిక్షణే మన ప్రేరణను అర్థవంతమైన ఫలితాలుగా మారుస్తుందని చెప్పారు.ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు నిజమేనా..? అన్న ప్రశ్నకు సాంకేతికత మన పనితీరును మెరుగుపరుస్తుందని చెప్పారు. దాన్ని సరిగ్గా వినియోగించుకుంటే ఏఐకి విద్యార్థులు భయపడాల్సిన పనిలేదన్నారు. టెక్నాలజీతో ఎలా పనిచేయాలన్నది నేర్చుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. జీవితంలో ఏదీ సులువుగా ఉండదన్నారు.విద్యార్థులకు ఐదు ట్రావెల్ డెస్టినేషన్స్ చెప్పండి..? అని అడుగగా.. ముందు మన సొంత ప్రాంతాలపై దృష్టిపెట్టాలని చెప్పారు. మన జిల్లా, నగరం, రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన ప్రాంతాల జాబితాను రాసుకోవాలన్నారు. ఆ తర్వాత ఎక్కడికి వెళ్లాలో ఎంచుకోవాలని చెప్పారు. అనంతరం మన సమీపంలో ఉన్న ప్రాంతాల విశిష్టతను తెలుసుకుంటే, అది భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.మంచి నాయకుడిగా ఎలా మారాలి..? అన్న ప్రశ్నకు మన విధివిధానాలకు ఎన్నటికీ భయపడకూడదని చెప్పారు. విధేయత, నిబద్ధతతో పనిచేయాలన్నారు. నిలకడగా సరైన పని చేయడమే నిజమైన నాయకత్వమని చెప్పారు. లీడర్‌షిప్‌నకు ముఖ్యమైన లక్షణం మీ ఆలోచనలను కనీసం 10 మందికైనా స్పష్టంగా తెలియజేయగలడమని అన్నారు.మెదడు ఆరోగ్యంగా పనిచేయాలంటే కంటినిండా నిద్రపోవాలని ప్రధాని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితాన్ని కూడా ఆస్వాదించాలని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంగా ఉండటం చాలా ముఖ్యమని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని ప్రధాని తెలిపారు.

# స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి విపక్షాలు సన్నద్ధం



న్యూఢిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తి చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు.అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 8న ప్రారంభమై ఫిబ్రవరి 13తో ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి.కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్పీ) తదితరల పార్టీల ఎంపీలు పాల్గొన్నట్టు చెబుతున్నారు.మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యామంటూ తమపై అసత్య ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఖండించారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తాము నిరసన తెలిపామని, హింసకు దిగాలని తాము అనుకోలేదని, విపక్షాలను ఎదుర్కొనే ధైర్యం ప్రధానికి లేకపోవడం వల్లే భయపడి సభకు రాలేదని మహిళా ఎంపీలు ఆ లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ఎంపిక చేసి మరీ 8 మంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారని, మాజీ ప్రధానులపై బీజేపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి, పలువురు మహిళా ఎంపీలు ఈ లేఖపై సంతకాలు చేశారు.

# మంథని మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించండి**

**- రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**-మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**

మంథని , మంథని మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. 8వవార్డు అభ్యర్థి లైశెట్టి రజిత రాజు,9వ వార్డ్ మారుపాక నిహారిక నాగరాజు, 4వ వార్డు అభ్యర్థి మద్దకట్ల స్రవంతి రమేష్ బాబు,5వ వార్డు అభ్యర్థి ముస్కుల సయేందర్ రెడ్డి రెడ్డి,7వ వార్డు అభ్యర్థి జంబోజి శ్రీమతి సమ్మయ్య ల వార్డులలో ఆయన పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వచ్చిన వెంటనే పట్టణ అభివృద్ధికి చాలా నిధులను కేటాయించామని,అభివృద్ధి పనులను నడుస్తున్నాయని అన్నారు, రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకొని మంథని పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏ అవసరం ఉన్నా అండగా నిలుస్తా: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం, ఫిబ్రవరి 9: ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్–టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని నడపడం చేతకావడం లేదు: కెటిఆర్

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో ప్రజలను మోసం చేశారని, అబద్ధాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని నడపడం చేతకావడం లేదు అని అన్నారు. భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలు ఏమయ్యాయి? అని ఇలాంటి బూతుల సిఎంను ఎప్పుడైనా చూశామా? అని ముఖం బాగోలేదని అద్దం పగలగొడతామా? అని కెటిఆర్ ప్రశ్నించారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని సింగరేణిని రేవంత్ రెడ్డి.. ఆయన బావమరిదికి రాసిచ్చారని విమర్శించారు. ఓటుకు నోటు చివరి దశకు రావడంతో ఫోరెన్సిక్ పత్రాలు తగలబెట్టారని, కాంగ్రెస్ కు ఓటు వేస్తే ప్రజలను ముంచుతారని మండిపడ్డారు. రూ.4వేలు పింఛన్, తులం బంగారం వచ్చినవారు.. 2 వేల పింఛన్, రైతు బంధు వచ్చిన వారు.. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. అధికారంలోకి రావడం పక్కా.. నకరాలు చేసే పోలీసుల తోకలు కత్తిరించడం పక్కా అని కెటిఆర్ హెచ్చరించారు.



# మున్సిపల్ కు అంతా సిద్ధం

### ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో సెలవు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా, పోలింగ్ జరిగే రోజైన ఫిబ్రవరి 11న ఓటర్లు తమ ఓటు హక్కును ఎటువంటి ఆటంకం లేకుండా వినియోగించుకోవడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో స్థానిక సెలవు ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.పోలింగ్ జరిగే మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, సహకార సంఘాలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు సెలవు వర్తిస్తుంది.విద్యాసంస్థల మూసివేత: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలకు ఆ రోజున సెలవు ప్రకటించాలని ఎస్ఈసీ స్పష్టం చేసింది. చాలా విద్యాసంస్థలను పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రైవేట్ కంపెనీలకు సూచన: సాఫ్ట్‌వేర్ సంస్థలు, షాపింగ్ మాల్స్, ఇతర ప్రైవేట్ పరిశ్రమలలో పనిచేసే సిబ్బందికి కూడా ఓటు వేయడానికి వెసులుబాటు కల్పించాలని, అవసరమైతే వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఎన్నికల సంఘం సూచించింది.కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యతలు: ప్రతి జిల్లాలో సెలవు ప్రకటన అమలును జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఓటర్లు తమ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చేలా అవగాహన కల్పించాలని ఎస్ఈసీ ఆదేశించింది.నిబంధనల ఉల్లంఘన: సెలవు ప్రకటించకుండా సిబ్బందిని విధులకు హాజరుకావాలని ఒత్తిడి చేసే సంస్థలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.పోలింగ్ శాతం పెంచడం, ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి పౌరుడిని భాగస్వామిని చేయడమే లక్ష్యంగా ఈ సెలవును ప్రకటించారు.మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయం రేవంత్ రెడ్డి సెట్ చేసిన అజెండా చుట్టూనే తిరుగుతోంది. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, దానినే అస్త్రంగా చేసుకుని అధికార పక్షానికి బుద్ధి చెబుతామని బీఆర్ఎస్ మొదట్లో ప్రకటనలు చేసిందిది. కానీ, క్షేత్రస్థాయిలోకి వెళ్లేసరికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నికల వాతావరణాన్ని తన నియంత్రణలోకి తీసుకున్నారు. ఆయన ఎంచుకున్న అజెండాలో ఎక్కడా పట్టణ సమస్యలు గానీ, అభివృద్ధి గానీ ప్రధానంగా లేవు. పూర్తిగా రాజకీయ విమర్శలే అస్త్రాలుగా మారి ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు.రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను కేవలం మున్సిపాలిటీల గెలుపు కోణంలో చూడకుండా, తన రాజకీయ ప్రత్యర్థులైన కేసీఆర్, మోదీల విశ్వసనీయతను దెబ్బతీసే రిఫరెండంగా మార్చేశారు. కేసీఆర్ జాతిపిత కాదు , ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులు ఎవరు , బీజేపీ–బీఆర్ఎస్ మధ్య ఉన్నది ఫెవికాల్ బంధం అంటూ ఆయన సంధిస్తున్న ప్రశ్నలు ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా కేసీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదంటూ బీజేపీని నిలదీయడం ద్వారా.. ఆ రెండు పార్టీల మధ్య రహస్య అవగాహన ఉందనే అభిప్రాయాన్ని బలంగా కల్పించడంలో రేవంత్ సఫలమయ్యారు.ముఖ్యమంత్రి ఇంత వేగంగా రాజకీయ ట్రాక్ మారుస్తారని బీఆర్ఎస్, బీజేపీ ఊహించలేకపోయాయి. కేటీఆర్ తన పార్టీ శ్రేణులకు స్థానిక సమస్యలపై పోరాడాలని లేఖలు రాస్తున్నప్పటికీ, రేవంత్ విసిరిన ట్రాప్‌లో చిక్కుకుని ప్రతిపక్షాలు కూడా అవే అంశాలపై కౌంటర్లు ఇవ్వడానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఫలితంగా, పట్టణాల్లో ఉండాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, హైడ్రా వంటి అంశాల కంటే కేసీఆర్ అరెస్ట్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలే ఎన్నికల ప్రధాన అజెండాగా మారిపోయాయి. రేవంత్ సెట్ చేసిన ఈ ఎజెండాలో ప్రతిపక్షాలు ఆయనను అందుకోలేక ఆయాసపడుతున్నాయి.ఒకవేళ ఇదే పద్ధతిలో ఎన్నికల ప్రచారం ముగిసి, పోలింగ్ జరిగితే రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యం ముందు రెండు ప్రధాన ప్రతిపక్షాలు తేలిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. స్థానిక సమస్యల కంటే రాష్ట్ర స్థాయి రాజకీయాల ప్రభావమే ఓటరుపై ఎక్కువగా పడుతోంది.



IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

## సంపాదకీయం

# ఇక గల్ఫ్ దేశాలే

ప్రపంచ వాణిజ్య యుద్ధాలు, ట్రంప్ టారిఫ్ వార్‌తో ప్రపంచ వ్యాప్తంగా సప్లయ్ చైన్ దెబ్బతింటోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణంగా చాలా దేశాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భారత్‌పై ట్రంప్ 2.0 విధించిన టారిఫ్‌లతో ఫార్మా, టెక్స్‌టైల్, జెమ్స్ తదితర రంగాలు ఒడిదుడుకులకు లోనయ్యాయి. చాలా మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ తరుణంలో మోదీ తన చాణక్యంతో వ్యాపార విస్తరణపై దృష్టి పెట్టారు. అమెరికాను మించిన ఒప్పందాలు చేసుకుంటూ టారిఫ్‌ల ప్రభావం భారత్‌పై పడకుండా చేశారు. ఆస్ట్రేలియా, యుకే, యుఏఈ, యురోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నారు. దీంతో షాక్ అయిన ట్రంప్ ఇప్పుడు దిగి వచ్చారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి సై అంటున్నారు. అదీ మనం చెప్పినట్లుగా, మన కండీషన్స్ అంగీకరిస్తూనే.ప్రపంచ వాణిజ్య యుద్ధాల మధ్య భారత్, యూరోపియన్ యూనియన్, అమెరికాతో ఒప్పందాల తర్వాత గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)లోని ఆరు దేశాలతో ఫ్రీ ట్రేడ్ ఒప్పంద చర్చలు ప్రారంభించింది. యూఏఈ, ఒమాన్‌తో ఇప్పటికే అమలులో ఉన్న ఒప్పందాలు ఆధారంగా, సౌదీ అరేబియా, ఖతర్, కువైత్, బహ్రెయిన్‌తో సంబంధాలు బలోపేతమవుతాయి. ఈ చొరవ భారత విదేశీ వ్యాపార వ్యూహానికి కొత్త ఊపిరి పోస్తుందిఒప్పందం విజయవంతమైతే, ఆహార ఉత్పత్తులు, ఫార్మా, టెక్నాలజీ ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. గల్ఫ్ దేశాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్‌లు మాన్యుఫాక్చరింగ్, ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో ప్రవేశిస్తాయి. ఇది ఉద్యోగాలు, జీడీపీ వృద్ధికి దోహదపడుతుంది. ఇప్పటికే యూఏఈతో విస్తరణ జరిగిన మోడల్, మిగతా దేశాలకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. రు నెలలుగా ట్రంప్ భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మోదీపై, భారత్‌పై విమర్శలు చేస్తున్నారు. అయితే మన సహనం మోదీకి చికాకు తెప్పించింది. చివరకు మోదీ వద్దకు ట్రంపే దిగివచ్చేలా చేసింది. ట్రంప్ టారిఫ్ వార్ నుంచి వెనక్కి తగ్గారు. 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. ఇక నెలలుగా జరుగుతున్న వాణిజ్య ఒప్పందం చర్చలు కొలిక్కి వచ్చాయి. మొదటి దశ వాణిజ్య ఒప్పందం ఆమోదం పొందింది. ఈమేరకు రెండు దేశాలూ ఐక్యంగా ప్రకటన విడుదల చేశాయి. పరస్పర ప్రయోజనాలు కలిగించే పూర్తి ఒప్పందానికి పునాది వేశాయి.తాజాగా కుదిరిన మధ్యంతర ఒప్పందంపై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. ఈ ఒప్పందాన్ని భారత వాణిజ్య చరిత్రలో మైలురాయిగా ప్రకటించారు. ఇది దేశ ఎగుమతులకు 30 ట్రిలియన్ డాలర్ల అవకాశాలు తెరుస్తుందని చెప్పారు. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), రైతులు, చేపలు పట్టేవారికి గణనీయ ప్రయోజనాలు చేకూరుతాయి. ఎగుమతుల పెరుగుదలతో దేశవ్యాప్తంగా మహిళలు, యువతకు అనేక ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.భారత్?అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో దుస్తులు, చర్మ సామగ్రి, జుట్టు ఉత్పత్తులు, ప్లాస్టిక్, రబ్బర్ వస్తువులు, కొన్ని రసాయనాలు, ఇంటి అలంకార వస్తువులు, చేతి పని నైపుణ్య ఉత్పత్తులు, ఎంపికైన యంత్రసామగ్రి ధరలు తగ్గుతాయి. అమెరికన్ పరిశ్రమ వస్తువులు, కొన్ని పండ్లు, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ టారిఫ్‌లను తొలగించనుంది లేదా తగ్గిస్తుంది. మరోవైపు, భారత జనరిక్ మందులు, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలపై అమెరికా సుంకాలు ఎత్తేసే అవకాశం ఉంది.భారత్, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపుతుందని అమెరికా పేర్కొంది. బదులుగా అమెరికా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనం, గ్యాస్ దిగుమతి చేస్తామని భారత్ అంగీకరించింది. 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ దిగుమతులకు మార్గం సుగమం అవుతుంది. ఇక భారత్?ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం కలిగిస్తోంది. అమెరికా టారిఫ్‌ల నుంచి తప్పించుకుని భారత టెక్స్‌టైల్స్, జెమ్స్ పరిశ్రమలు యూరప్ మార్కెట్‌లో ప్రవేశపెట్టుకుంటున్నాయి. పాక్ నుంచి యూరప్‌కు సంవత్సరానికి 9 బిలియన్ డాలర్ల ఎగుమతుల్లో టెక్స్‌టైల్స్, అపారెల్‌లు ప్రధానం. పన్ను రహిత భారత ఎగుమతులు పోటీని పెంచుతాయి.పాక్ ఎగుమతుల్లో 66% పన్ను రహితం, సంవత్సరానికి 7 బిలియన్ డాలర్ల టెక్స్‌టైల్స్ ఎగుమతులే. భారత్?ఈయూ ఒప్పందంతో ఇవి సగానికి పడిపోవచ్చు. కోటి మంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉంది. పాకిస్తాన్ కామర్స్ మంత్రి, టెక్స్‌టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భారత డీల్ పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.అమెరికా మార్కెట్ నష్టాన్ని భారతం యూరప్‌తో భర్తీ చేసుకుంది, ఇక పాకిస్తాన్ యూరప్ ఎగుమతుల కోసం భారత ఎగుమతులతో పోటీ పడాల్సిన పరిస్థితి. ట్రంప్ సంబంధాలు ఆర్థిక లాభాలు ఇవ్వకపోగా, భారత వాణిజ్య వ్యూహం పాక్ వస్త్ర పరిశ్రమను చావుదెబ్బ కొట్టింది.గల్ఫ్ దేశాలు ప్రపంచ ఇంధన వనరుల 40% నియంత్రిస్తున్నాయి. ఈ ఒప్పందం భారత ఇంధన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వాణిజ్య రక్షణను పెంచుతుంది. గల్ఫ్ దేశాలు ఆయిల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థల నుంచి డైవర్సిఫై అవుతున్న సమయంలో, భారత మార్కెట్ వారికి ఆకర్షణీయంగా మారుతోంది. ఇది ద్వైపాక్షిక వ్యాపారాన్ని రెట్టింపు చేసే అవకాశం ఉంది.

# యువ ప్రతిభను ప్రదర్శించే ఉత్సాహభరితమైన 'బ్రెయిన్ స్పార్క్




'బ్రెయిన్ స్పార్క్స్ – ఒక విద్యా ఎక్స్‌పో'ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా సృజనాత్మకత, ఆవిష్కరణ మరియు అభ్యాస కేంద్రంగా రూపాంతరం చెందింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ కార్యక్రమంలో నర్సరీ నుండి ఎచీ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, వారు విస్తృత శ్రేణి విషయాలలో తమ ప్రతిభను మరియు వినూత్న ప్రాజెక్టులను గర్వంగా ప్రదర్శించారు.ఈ ఎక్స్‌పో యువ అభ్యాసకులకు ఆచరణాత్మక నమూనాలు, సృజనాత్మక ప్రదర్శనలు, శాస్త్రీయ ప్రయోగాలు, కళాత్మక ప్రదర్శనలు మరియు అంతర్ విభాగ ప్రాజెక్టుల ద్వారా విద్యా భావనలపై వారి అవగాహనను ప్రదర్శించడానికి ఒక డైనమిక్ వేదికగా పనిచేసింది. పర్యావరణ అవగాహన చొరవలు మరియు గణిత నమూనాల నుండి చారిత్రక వినోదాలు, భాషా ఆధారిత ప్రదర్శనలు మరియు ప్రాథమిక సాంకేతిక ప్రదర్శనల వరకు, యువ పాల్గొనేవారు అద్భుతమైన ఊహ, పరిశోధన నైపుణ్యాలు మరియు జట్టుకృషిని ప్రదర్శించారు.ఈ కార్యక్రమాన్ని ×ముఖ్య అతిథి, ××ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఖమీూంజ)× ప్రిన్సిపల్ సైంటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ అహ్మద్

**– ఒక విద్యా ఎక్స్‌పోను ౦ఎ౦ఓ హై స్కూల్ నిర్వహిస్తుంది**
**హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని ౦ఎ౦ఓ హై స్కూల్,**

హుస్సేన్×× ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా, డాక్టర్ హుస్సేన్ పాఠశాల ఉపాధ్యాయుల అవిశ్రాంత కృషిని మరియు విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన సృజనాత్మకతను ఎంతో అభినందించారు. చిన్న వయస్సు నుండే పిల్లలలో అనుభవపూర్వక అభ్యాసాన్ని ప్రోత్సహించే మరియు ఉత్సుకతను పెంపొందించే అటువంటి ప్రత్యేకమైన మరియు స్ఫూర్తిదాయకమైన వేదికను అందించినందుకు ౦ఎ౦ఓ హై స్కూల్‌ను ఆయన ప్రశంసించారు. నమ్మకంగా మరియు వినూత్నంగా భవిష్యత్ నాయకులను నిర్మించడానికి సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మక అనువర్తనంతో కలపడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.×౦ఎ౦ఓ హై స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ మెహతా× విద్యార్థులు మరియు అధ్యాపకుల పట్ల తన గర్వాన్ని వ్యక్తం చేస్తూ, 'బ్రెయిన్ స్పార్క్స్' వంటి కార్యక్రమాలు పాఠశాల యొక్క సమగ్ర విద్య దృక్పథానికి సరిగ్గా సరిపోతాయని పేర్కొన్నారు. ఇటువంటి ఎక్స్‌పోలు పిల్లలు విమర్శనాత్మక ఆలోచన, ప్రెజెంటేషన్ నైపుణ్యాలు మరియు విశ్వాసాన్ని పెంపొందించడంలో ఎలా సహాయపడతాయో ఆమె హైలైట్ చేసింది, అదే సమయంలో అభ్యాసాన్ని ఆనందదాయకంగా మరియు అర్థవంతంగా చేస్తుంది.ఈ సందర్భంగా విద్యార్థులతో సంభాషించిన అనేక మంది ప్రముఖులు మరియు వారి కృషిని అభినందించారు. హాజరైన వారిలో:– ×మిస్టర్ అబ్దుల్ ఖాదీర్×– ×మిస్టర్ సయ్యద్ అహ్మద్×– ×డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్×, అధ్యక్షుడు, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్అతిథులు ఉపాధ్యాయుల అంకితభావం మరియు మార్గదర్శకత్వాన్ని అభినందించారు




మరియు వారి అద్భుతమైన ప్రదర్శనలు మరియు నమ్మకమైన వివరణలకు విద్యార్థులను ప్రశంసించారు. మేధో వృద్ధిని మరియు సర్వతోముఖాభివృద్ధిని ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం కొనసాగించాలని వారు పాఠశాలను ప్రోత్సహించారు.'బ్రెయిన్ స్పార్క్స్ – యాన్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌పో' ౦ఎ౦ఓ హై స్కూల్ విద్యార్థుల విద్యా నైపుణ్యం మరియు కళాత్మక ప్రతిభను హైలైట్ చేయడమే కాకుండా, పునాది సంవత్సరాల నుండి ఉన్నత పాఠశాల వరకు ఆవిష్కరణ, ఉత్సుకత మరియు ఆనందకరమైన అభ్యాసాన్ని పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను కూడా బలోపేతం చేసింది.ఎక్స్‌పోకు హాజరైన తల్లిదండ్రులు, సందర్శకులు మరియు విద్యా ఔత్సాహికులు ప్రదర్శించబడిన పని నాణ్యత మరియు యువ పాల్గొనేవారి ఉత్సాహాన్ని చూసి స్పష్టంగా ఆకట్టుకున్నారు.ప్రారంభం నుండి నాణ్యమైన విద్య మరియు సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించినందుకు ప్రసిద్ధి చెందిన రాజేంద్రనగర్‌లో బాగా స్థిరపడిన సంస్థ ౦ఎ౦ఓ హై స్కూల్, ఈ విజయవంతమైన విద్యా మహోత్సవం ద్వారా అర్థవంతమైన అభ్యాస అనుభవాలను సృష్టించడంలో తన నైపుణ్యాన్ని మరోసారి

# కమిషనర్ల ఏర్పాటుకు కసరత్తు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, (న్యూస్ పల్స్)అధికారికంగా గ్రేటర్ హైదరాబాద్‌మున్సిపల్ కార్పొరేషన్ మూడు మహా నగరపాలక సంస్థలుగా ఏర్పాటు కాలేదు గానీ పరిపాలన మాత్రం ఆ మేరకు మెల్లగా పట్టాలెక్కుతున్నట్లు కనబడుతుంది. మూడు జోన్లకు ఓ అదనపు కమిషనర్ చొప్పున నియమించిన ఆ ఇద్దరు అధికారులకు శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పరిపాలన బాధ్యతలపై స్పష్టమైన వివరాలను ఇచ్చారు. మీకు కేటాయించిన జోన్లకు సంబంధించిన పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దుకోవాలని, జోనల్ కమిషనర్లతో పని చేయించుకోవడం మీ బాధ్యతే అని టెలీ కాన్ఫరెన్స్‌లో వారికి పలు రకాల సూచనలు చేశారు. కొనసాగింపుగా ఆయా జోన్ల పరిపాలన, ఆర్థిక, టౌన్ ప్లానింగ్ విభాగాలకు ఉన్నతాధికారులను సైతం నియమించారు.ప్రస్తుతం జీహెచ్?ఎంసీలో 12 జోన్లు, వాటి పరిధిలో 60 సర్కిళ్లు ఉన్నాయి. జీహెచ్ఎంసీ పరిధి శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, గోల్కొండ జోన్లకు పరిమితం కానుంది. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్లతో గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీసీఎంసీ), మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్ జోన్లతో గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(జీఎంఎంసీ) ఏర్పాటవుతాయని తెలుస్తోంది. జీఎంఎంసీ పరిధి అదనపు కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి, జీసీఎంసీ పరిధికి ప్రస్తుత అదనపు కమిషనర్ సృజనని కమిషనర్లుగా నియమిస్తూ పాలకమండలి పూర్తయ్యాక ఉత్తర్వు వెలువడుతుందని విశ్వసనీయ వర్గాల సమాచారంనూతన గ్రేటర్ కార్పొరేషన్ల టౌన్ ప్లానింగ్ వ్యవహారాల నిర్వహణను ఇద్దరు డైరెక్టర్ హోదాలో ఉన్న అధికారులకు అప్పగిస్తూ కమిషనర్ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై ఆయా జోన్ల పరిధిలోని నిర్మాణ అనుమతుల దరఖాస్తులు వారి ద్వారానే కమిషనర్ పర్మిషన్?కు వెళ్లనున్నాయి.విలీనంతో 300 డివిజన్ల పరిధిలోని నగరానికి 20శాతం మేర ఉద్యోగుల కొరత ఏర్పడింది. పారిశుద్ధ్య, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో ఎక్కువ ఖాళీలు ఉన్నాయని అధికారులు లెక్కలను తేల్చారు. మరో 1,500 మంది అవసరమని, ఉన్నతాధికారులతో తక్షణమే కమిటీ వేయాలని నిర్ణయించారు.జీహెచ్?ఎంసీ పాలకమండలి గడువు వచ్చే ఫిబ్రవరి 10తో ముగియనుంది. తర్వాత 300 డివిజన్లను మూడు భాగాలుగా చేసే ప్రక్రియ అధికారికంగా మొదలుకానుంది. మార్చి లేదా ఏప్రిల్‌లో ఎన్నికలు ఉంటాయనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. జులై నాటికి నిర్వహించకపోతే 2027 వరకు జరిగే అవకాశం ఉండదని సంబంధిత అధికారులు పలు విశ్లేషణలు చేస్తున్నారు. జనగణన పూర్తవుతుందని, కొత్త జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపట్టి ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు.వంద, రెండు వందలు కాదు. ఏకంగా 4 వేలకుపైగా ఫిర్యాదులు జీహెచ్?ఎంసీ విస్తరణ సమస్యపై బుట్ట దాఖలయ్యాయి. డివిజన్లు పెంచండి, హద్దులు మార్చండంటూ రాజకీయ నేతలు, శివారు ప్రాంత ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను జీహెచ్ఎంసీ నిర్మొహమాటంగా తిరస్కరించడం పట్ల వారిలో ఆందోళన నెలకొంది. అందులో 90 శాతం అర్జీలు వేర్వేరు రాజకీయ పార్టీల నేతలవి కావడం గమనార్హం. ముందుగా నిర్ణయించుకున్నట్లుగానే డివిజన్ల పునర్విభజనను పూర్తి చేశారనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. జనాభా, విస్తీర్ణం దృష్ట్యా సమతూకం పాటించలేదని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలే కాకుండా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కూడా జీహెచ్?ఎంసీ విస్తరణను సవరించాలని కోరుతున్నారు.ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ పరిధితో సరిపడా భూలభ్యత, రవాణా, నివాసం, వర్షపు నీటి పారుదల, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో సమగ్ర మెట్రోపాలిటన్ ప్రణాళికలు అమలు చేసే అవకాశం ఉంది. అలాగే కొత్తగా విలీనమైన ప్రాంతాలకు జీహెచ్ఎంసీ నిధులు, సాంకేతిక నైపుణ్యం, పారిశుధ్యం, దోమల నివారణ, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, అత్యవసర సేవలు వంటి ప్రామాణిక పౌర సేవలు మరింత మెరుగ్గా అందే అవకాశం ఉంది. ప్రపంచస్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే దిశగా ఈ ప్రక్రియ కీలక ఘట్టమని ప్రభుత్వం భావిస్తోంది.



ఎల్బీనగర్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు రేపు ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ మరియు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో ఆ యొక్క అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా టీపీసీసీ కేంద్ర కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గారిని కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి గారు, బానోతు సుజాత నాయక్ గారు, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గారు ఆహ్వానించారు. మంత్రిగారి పర్యటనను విజయవంతం చేయాల్సిన విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు కూడా ఉన్నారు.

# పోటీలోనూ..ఆమెదే రాజ్యం...

హైదరాబాద్, ఫిబ్రవరి 9, (న్యూస్ పల్స్)తెలంగాణలో మరోసారి ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్రంలో 11వ తేదీన జరగనున్న ఏడు నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944(ఏకగ్రీవాలతో కలిపి) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పురపాలక ఎన్నికల్లో పురుష అభ్యర్థుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. మొత్తం పోటీదారుల్లో 6,508 మంది (50.27శాతం) మహిళా అభ్యర్థులు ఉన్నారు. పురుష అభ్యర్థులు 6,436 (49.73 శాతం) మంది.నగరపాలికల్లో అత్యధికంగా కరీంనగర్‌లో 66 డివిజన్లకు 398 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.పురపాలికల్లో ఆదిలాబాద్‌లో అత్యధికంగా 49 వార్డులకు 314 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అత్యల్పంగా కొడంగల్ మున్సిపాలిటీలో 12 వార్డులకు 34 మంది మాత్రమే ఎన్నికల బరిలో నిలిచారు.నగరపాలికల పరంగా పరిశీలిస్తే మహబూబ్‌నగర్‌లో అత్యధికంగా 127 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. పురపాలికల్లో ఆదిలాబాద్‌లో 93 మంది పోటీలో నిలిచారు. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను తెలంగాణ ఎన్నికల సంఘం విడుదల చేసింది.పార్టీల వారీగా పోటీ చేసే స్థానాలు : రాష్ట్రవ్యాప్తంగా ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తోందనే వివరాలను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. 2,948 (98.3 శాతం) స్థానాల్లో అధికార కాంగ్రెస్? పార్టీ పోటీచేస్తోంది. భారత రాష్ట్రసమితి? 2,878 స్థానాల్లో (96 శాతం), బీజేపీ 2,634 (87.3 శాతం), ఇండిపెండెంట్ అభ్యర్థులు 2,786 (94 శాతం), జనసేన పార్టీ 332 స్థానాల్లో (11.1 శాతం), మజ్లిస్ 282 (9.4శాతం), ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288 (11.1శాతం),

**50 శాతానికి మించి బరిలో మహిళలు**

బీఎస్పీ 213 (7.1శాతం), సీపీఐ 168 (5.6 శాతం), సీపీఎం 108 ( 4.2శాతం), ఆప్ 38 (1.2 శాతం), ఐయూఎంఎల్ 9 (0.3శాతం) స్థానాలకు పోటీ చేస్తున్నాయి.

కార్పొరేషన్లు, పురపాలికలవారీగా : ఏడు కార్పొరేషన్ల పరిధిలో 414 డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో 2,225 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. పురపాలికల వారీగా చూస్తే 116లో 10,719 మంది పోటీ చేస్తున్నారు.అభ్యర్థుల విద్యార్హతలు : నగర, పురపాలక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారిలో కొంతమంది నిరక్షరాస్యులున్నారు. ఆ వివరాలు ఇవేవిద్యార్హత సంఖ్యపోస్టు గ్రాడ్యుయేట్లు 775గ్రాడ్యుయేట్లు 2,903అండర్ గ్రాడ్యుయేట్లు 7,917నిరక్షరాస్యులు 1,291: నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల ఎన్నికల్లో 14 మంది ఏకగ్రీవమైనట్లుగా ఎస్?ఈసీ( రాష్ట్ర ఎన్నికల సంఘం) ప్రకటించింది. ఇందులో ఇద్దరు నగరపాలికల పరిధిలోని వారు కాగా 12 మంది పురపాలికల్లోని అభ్యర్థులు. మొత్తం 14లో 12 మంది అధికార కాంగ్రెస్ అభ్యర్థులు కాగా ఇద్దరు బీఆర్ఎస్? పార్టీకి చెందిన వారని ఎస్?ఈసీ పేర్కొంది.హస్తం పార్టీకి రెండు డివిజన్లు ఏకగ్రీవమయ్యాయి. మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లోని 58వ డివిజన్‌లో రమాదేవి, రామగుండం కార్పొరేషన్‌లోని ఒకటో డివిజన్‌లో మాడివల్లి విజయలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పలుచోట్ల పురపాలికల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## అడ్వకేట్ స్వప్న దారుణ హత్య కేసులో దోషులను అరెస్టు :వైస్ చైర్మన్ కె. సునీల్ గౌడ్ డిమాండ్ చార్మినార్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిరసన ప్రదర్శన






ఇయ్యాల తెలంగాణ : అడ్వకేట్ స్వప్న దారుణ హత్య కేసులో దోషులను అరెస్టు చేయాలని ? బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కె. సునీల్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సిటీ సివిల్ కోర్టు బార్? అసోసియేషన్ ?ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిరసన ప్రదర్శనను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిటీ సివిల్ కోర్టు బార్? అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్? కుమార్?, చేవెళ్లలో కోర్టు బార్? అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూధన్? రెడ్డి వందలాది మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇయ్యాల తెలంగాణ


# రష్యా ఇంధనం కొనేందుకు ఇంకా ఆర్డర్ ఇవ్వని భారత రిఫైనరీలు!



న్యూఢిల్లీ: భారత్‌కు చెందిన రిఫైనరీ సంస్థలు.. రష్యా నుంచి ఇంధనకొనుగోళ్లను దాదాపు ఆపేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఓ కథనం ప్రముఖ మీడియా ఏజెన్సీలో ప్రచురితమైంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం సంస్థలతో పాటు అతిపెద్ద రిఫైనరీ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసేందుకు ఆఫర్లు వెల్లడించడం లేదని తెలిసింది. మార్చి, ఏప్రిల్ నెలకు కావాల్సిన ఆయిల్ లోడింగ్‌కు చెందిన ఆర్డర్లు రాలేదని ఆ మీడియా కథనంలో వెల్లడైంది. అయితే ఐఓసీ, బీపీ, రిలయన్స్ సంస్థలు.. మార్చి నెలకు కొంత మేర ఆర్డర్ గతంలోనే చేసుకున్నా.. ఇతర ఇండియన్ కంపెనీలు మాత్రం తమ ఆర్డర్‌ను పూర్తిగా నిలిపివేసినట్లు తెలిసింది. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ట్రేడ్‌డీల్ కుదిరిన నేపథ్యంలో భారతీయ రిఫైనరీలు రష్యా నుంచి చమురును కొనడం ఆపేసిట్లు భావిస్తున్నారు. రష్యా నుంచి ఇంధన దిగుమతులు 38 నెలల కనిష్టానికి పడిపోయాయి. 2025 డిసెంబర్‌లో 2.7 బిలియన్ల డాలర్లు ఉన్నది. ఆయిల్ దిగుమతిపై భారత ప్రభుత్వం నేరుగా ఆదేశాలు ఇవ్వకున్నా.. కంపెనీలు మాత్రం కొత్తగా ఎటువంటి ఆర్డర్ పెట్టలేదని తెలుస్తున్నది.

# గ్లోబల్ విద్యా మార్పిడికి వేదికగా బీబీనగర్ రాక్‌వుడ్స్ పాఠశాల



బీబీనగర్, ఫిబ్రవరి 09 : బీబీనగర్‌లోని రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ గ్లోబల్ విద్యా అనుభవాల మార్పిడికి వేదికగా నిలిచింది. వివిధ దేశాలకు చెందిన సుమారు 70 మంది విదేశీ ఉపాధ్యాయులు పాఠశాలను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంజిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాల చైర్మన్ రామానాయుడు ఆలోచనల మేరకు ఈ అంతర్జాతీయ ఉపాధ్యాయుల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. తరగతి గదుల పరిశీలన, విద్యార్థులతో ప్రత్యక్ష పరస్పర చర్చల ద్వారా ఈ కార్యక్రమం కొనసాగిందన్నారు. సందర్శన సమయంలో విదేశీ ఉపాధ్యాయులు తరగతి గదుల్లో విద్యార్థులతో చురుకుగా మమేకమై, నూతన బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యాస విధానం, ఉత్సాహ భరితమైన తరగతి వాతావరణాన్ని ప్రశంసించారని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో తమ సంభాషణా నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన సామర్థ్యాన్ని ప్రదర్శించారని అన్నారు. పెరూ, కంబోడియా, మెక్సికో, కజాఖిస్తాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా దేశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు ఒకే వేదికపై కలుసుకుని నాణ్యమైన విద్య పట్ల తమ నిబద్ధతను వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎఫ్ఎల్‌యూ విశ్వవిద్యాలయానికి చెందిన ఈఎల్‌టీ ప్రొఫెసర్ సువర్ణ విదేశీ ఉపాధ్యాయ బృందంతో ఆలోచనాత్మక చర్చలు జరిపి విలువైన సూచనలు అందించారని తెలిపారు. ఈ అంతర్జాతీయ సందర్శన రాక్‌వుడ్స్ స్కూల్ అధ్యాపక బృందానికి కూడా ప్రేరణనిచ్చే అనుభవంగా నిలిచిందని, ప్రపంచ స్థాయి దృష్టితో విద్యార్థులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇలాంటి విద్యా కార్యక్రమాలను భవిష్యత్‌లోనూ కొనసాగిస్తామని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

# గూండారాజ్యాన్ని మేం ఆమోదించం: సీజేఐ

న్యూఢిల్లీ: గూండారాజ్యం ఆమోదయోగ్యం కాదు అని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టులో ఓ న్యాయవాదిపై జరిగిన దాడి కేసులో సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ న్యాయవాది దాఖలు చేసిన అత్యవసర పిటీషన్ పై సుప్రీంకోర్టు స్పందిస్తూ.. ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఆశ్రయించాలని కోరింది. ఫిబ్రవరి 7వ తేదీన తీస్ హజారీ కోర్టులో నిందితుడి తరపున వాదిస్తున్న లాయర్‌పై మరో వర్గానికి చెందిన లాయర్, అతని మనుషులు కోర్టులోనే దాడి చేశారు. జడ్జీ ముందునేగా ఆ అటాక్ జరిగింది. కోర్టులో అందరు ఉన్నప్పుడే ఈ ఘటన జరిగినట్లు ఆ న్యాయవాది తన పిటీషన్‌లో పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై స్పందిస్తూ.. జనవరి 7వ తేదీన జరిగిన ఘటన గురించి ఢిల్లీ హైకోర్టు సీజేకు ఇన్ఫార్మ్ చేశారా అని సుప్రీం ప్రశ్నించింది. ఢిల్లీ హైకోర్టు సీజేకు లేఖ రాసి, ఆ లేఖను తనకు కూడా పంపమని సుప్రీం సీజే అన్నారు. తొలుత హైకోర్టు చీఫ్ జస్టిస్ దీనిపై స్పందించాలన్నారు. అయితే పరిపాలనా విభాగం చర్యలు తీసుకుంటుదని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. ఇలాంటి గుండారాజ్యం తమకు ఆమోదయోగ్యం కాదు అని, అంటే ఇక్కడ చట్టం విఫలమైనట్లే అని పేర్కొన్నది. తమ పరిధిలో ఉన్న హైకోర్టుకు వెళ్లాలని కోర్టు చెప్పింది.



# రామాయంపేట చౌరస్తాకు వస్తే ఎవరికి రుణమాఫీ అయిందో తేల్చుకుందాం..

## రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆధ్వర్యంలో చేపట్టిన భారీ రోడ్ షోకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు హరీష్ రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు కాంగ్రెస్ పాలనపై, రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డిని చూస్తుంటే ఒక సామెత గుర్తొస్తుంది.. బొగ్గును పాలతో కడిగితే తెలుపు రాదు. అలాగే రేవంత్ రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీకి పోయినా ఆయన బుద్ధి మారలేదు, భాష మారలేదు. హార్వర్డ్ కు వెళ్లి అక్కడి పరువు తీశాడన్నారు హరీష్ రావు. నా ఎత్తు గురించి, కేటీఆర్ ఇంగ్లీష్ గురించి, పేగులు-లాగులు అంటూ మాట్లాడితే.. అవ్వాతాతల కడుపు నిండుతుందా..? నీ బూతులతో పేదోడి ఆకలి తీరుతుందా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మామూలోడు కాదు.. ఏకంగా దేవుళ్లనే మోసం చేశాడు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తానని ఏడుపాయల అమ్మవారి మీద, మెదక్ చర్చి ఏసుప్రభువు మీద ఒట్టేసి మాట తప్పాడు. దేవుళ్లనే మోసం చేసిన పాపాత్ముడు కాబట్టే.. అమ్మవారి కోపానికి భయపడి ఈ రోజు మెదక్ జిల్లాకు రావడానికి ముఖం చాటేశాడు. కరీంనగర్, వరంగల్ పోయిండు కానీ మెదక్ రాలేకపోయాడు. రావయ్యా రేవంత్ రెడ్డి.. పోలీసులు లేకుండా రామాయంపేట చౌరస్తాకు రా. ఎవరికి రుణమాఫీ అయ్యిందో, ఎవరికి కాలేదో ఇక్కడే తేల్చుకుందాం. నేను ఒక్కడినే వస్తా.. నువ్వు ఒక్కడివే రా..సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో బాండ్ పేపర్ల మీద సంతకాలు పెట్టించి ఆరు గ్యారెంటీలు ఇస్తామన్నారు. ఈ రెండున్నరేళ్లలో ఏ ఒక్కటైనా అమలు చేశారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. అవ్వతాతలకు రూ. 4000 పెన్షన్ ఇస్తామన్నారు.. ఇచ్చారా..?ఆడబిడ్డలకు రూ. 2500, తులం బంగారం ఇస్తామన్నారు ఇచ్చారా..? రైతుబంధుకు ఎసరు పెట్టారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, కేసీఆర్ కిట్.. అన్నీ బంద్ పెట్టారు. రామాయంపేట అభివృద్ధి జరిగింది కేసీఆర్ హయాంలోనే. రామాయంపేటకు డిగ్రీ కాలేజీ ఇచ్చింది కేసీఆర్ కాదా..? ఆర్డీవో ఆఫీస్ తెచ్చింది కేసీఆర్ కాదా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. రోడ్లు బాగు చేసి, ఇక్కడి భూముల విలువ పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వం..కాంగ్రెస్ వచ్చి రెండున్నరేళ్లయింది.. రామాయంపేటలో ఒక్క రూపాయి పని చేశారా..?కేసీఆర్ ఉన్నప్పుడు ఆటో డ్రైవర్ కు చెప్పినా యూరియా బస్తాలు ఇంటికి వచ్చేవి. ఇప్పుడు రేవంత్ రెడ్డి వచ్చాక యూరియా దొరకడమే గగనమైంది. అప్పుడు 24 గంటల కరెంట్ ఉంటే.. ఇప్పుడు 12 గంటలు కూడా సక్కగా ఇస్తలేరు. రామాయంపేటకు గుండాగిరి చేసే వాళ్లు కావాలా.. ప్రజల కు సేవ చేసే నాయకులు కావాలా.. ఆలోచించు కోండి. మా కార్యకర్తలకు నేను అండగా ఉంటా. వాళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు. మర్యాదకు మర్యాద.. దేనికైనా సిద్ధం.. నా ఇంటికి నీ ఇల్లు ఎంత దూరమో.. నీ ఇంటికి నా ఇల్లు అంతే దూరం. గుర్తుపెట్టుకో అని హరీష్ రావు కాంగ్రెస్ నాయకులను హరీష్ రావు హెచ్చరించారు. రామాయం పేటలో కారు గుర్తు మీద మీరు గుద్దే గుద్దుకు.. జూబ్లీహిల్స్ లో కూర్చున్న రేవంత్ రెడ్డికి గువ్వ పలగాలి. అప్పుడే కాంగ్రెస్ కు బుద్ధి వస్తుంది. రామాయంపేట అభివృద్ధి ఆగకూడదంటే కారు గుర్తుకే ఓటేయండి.

# 'బాలాజీ నాయక్ పిల్లలకు న్యాయం చేయాలి'

**బాలాజీ ఆత్మహత్యకు కారణమైన భార్య, ఆమె ప్రియుడిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి**

**న్యాయం జరిగే వరకు పోలీస్ స్టేషన్ దగ్గర నుంచి కదలం**

**పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా, ఎస్ఐ వాహనాన్ని అడ్డుకున్న బాధితులు**



మర్రిగూడ, ఫిబ్రవరి 09 : మర్రిగూడ మండలంలోని వెంకేపల్లి తండాకు చెందిన జటావత్ బాలాజీ నాయక్ (35), రజిత దంపతులు. వీరికి 15 ఏళ్ల లోపు కుమార్తె, కుమారుడు ఉన్నారు. బాలాజీ నాయక్ హైదరాబాద్‌లో కారు డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన జటావత్ హాథీరామ్ వరసకు వదిన అయినా రజితతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఇతను ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. హాథీరామ్ కు ఇంకా వివాహం కాలేదు. గత కొద్ది కాలంగా వీరి మధ్య జరుగుతున్న వివాహేతర సంబంధం బాలాజీ నాయక్ కు తెలిసి మందలించాడు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టి కూడా హెచ్చరించాడు. వారిద్దరు తీరు మార్చుకోలేదు. ఇంటి వద్ద బాత్రూంలో వారిరువురు ఈ నెల 2న ఏకాంతంగా ఉండడానికి చూసి భర్త తట్టుకోలేకపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన బాలాజీ నాయక్ తన కుమారుడు చరణ్ తో సెల్ఫీ వీడియో తీస్తూ తన ఆవేదనను వెల్లగక్కాడు. అందులో బతకలేనని పేర్కొన్నాడు. క్షణికావేశంతో ఈ నెల 3న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుమారుడు ఇరుగుపొరుగు వారికి చెప్పడంతో హుటాహుటిన బాలాజీని హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఈ నెల 7న మరణించాడు. మృతదేహాన్ని అదే రోజున పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాలాజీ సోదరుడు సాగర్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పచ్చని సంసారంలో చిచ్చు పెట్టిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు హాథీరామ్ ను, భర్త మందలించినా ఇంతటి ఘాతుకానికి పాల్పడిన రజితను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాలాజీ కుటుంబ సభ్యులు, బంధువులు పిల్లలతో కలిసి మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అభం శుభం తెలియని చిన్నారులకు దిక్కు లేకుండా పోయిందని వారికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయడం లేదని, మృతదేహాన్ని కూడా అప్పగించడం లేదని వారు మండిపడ్డారు. బాలాజీ నాయక్ మృతికి కారణమైన నిందితులను పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. ఎస్ఐ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. చనిపోయి రెండు రోజులు కావస్తున్న ఇంతవరకు డెడ్ బాడీ అప్పగించలేదన్నారు. న్యాయం చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులకు ఏ రకమైన కేసులు పెట్టారో, పిల్లల భవిష్యత్‌కు ఏ భరోసా కల్పిస్తారో అర్థం కావడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం..

## ఐసీయూలోని నవజాత శిశువు మృతి

లక్నో: ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలకు ఐసీయూలోని నవజాత శిశువు తీవ్ర కాలిన గాయాలతో మరణించింది. దీంతో ఆ శిశువు కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు. ఆసుపత్రి నిర్లక్ష్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బీతూర్‌లోని రాజా నర్సింగ్ హోమ్‌లో ఒక మహిళ ఆడబిడ్డను ప్రసవించింది.

పుట్టిన వెంటనే ఆ నవజాత శిశువును నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)లో ఉంచారు. కాగా, ఆదివారం సాయంత్రం ఆ హాస్పిటల్‌లోని ఎన్ఐసీయూ వార్డులో అగ్నిప్రమాదం సంభవించింది. ఆ నవజాత శిశువు ముఖం, ఛాతి, పొట్టపై తీవ్రమైన కాలిన గాయాలయ్యాయి. కాకాడియోలోని ప్రైవేట్ పిల్లల నర్సింగ్ హోమ్‌కు తరలిస్తుండగా ఆడ బిడ్డ చనిపోయింది. మరోవైపు ఆ నవజాత శిశువు కుటుంబ సభ్యులు ఆగ్రహించారు. ఆ ప్రైవేట్ ఆసుపత్రి వద్ద నిరసన తెలిపారు. హాస్పిటల్ నిర్లక్ష్యం వల్ల బిడ్డ మరణించడంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



బీబీనగర్, ఫిబ్రవరి 9 : బీబీనగర్ మండలంలోని రావిపహడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మైలారం శంకరయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయనకు ముగ్గురు పిల్లలు. కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేదు. దీంతో బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ యర్కకల సుధాకర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్ సహకారంతో రూ.20 వేల ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకులు సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెడబోయిన వెంకటేష్, ఉప సర్పంచ్ ఇంద్రాల భిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుర్ల రమేశ్, ఉపాధ్యక్షుడు కొంతం భాస్కర్ గౌడ్, వార్డు సభ్యులు కూకుట్ల భవిత, బాలరాజ్, ఆవుర్ల పాండు, ఏంజాల బాలకృష్ణ, కొత్త అనంత రెడ్డి, ఆవుర్ల నరసింహ, బొల్లేపల్లి నరసింహ, బొల్లేపల్లి జాంగిర్ పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత.. హోటల్ వద్ద కారులో రెండు ఈవీఎంలు



ముంబై: జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత అర్ధరాత్రి వేళ ఒక హోటల్ వద్ద ఉన్న కారులో రెండు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు కనిపించాయి. దీంతో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే ఓటింగ్‌కు వినియోగించని 'రిజర్వ్' ఈవీఎంలని ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. వీటిని సకాలంలో స్ట్రాంగ్ రూమ్‌కు తరలించకపోవడంపై చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సోలాపూర్‌తో సహా 12 జిల్లా పరిషత్, 125 పంచాయతీలకు ఫిబ్రవరి 7న ఎన్నికలు జరిగాయి. కాగా, పోలింగ్ ముగిసిన తర్వాత శనివారం అర్ధరాత్రి వేళ మోహోల్‌లోని ఒక హోటల్ సమీపంలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారి కోసం అద్దెకు తీసుకున్న కారులో రెండు ఈవీఎంలు కనిపించాయి. దీంతో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగినట్లు ఎన్సీపీ అభ్యర్థి ఆరోపించారు. దీనిపై విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ సమాచారం తెలిసిన వెంటనే ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్, పోలీస్ సిబ్బంది ఆ హోటల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉన్న కారులోని ఈవీఎంలను తనిఖీ చేశారు. అవి 'రిజర్వ్' ఈవీఎంలు అని, ఓటింగ్ కోసం ఉపయోగించలేదని ఎన్నికల అధికారి తెలిపారు. ఆ రెండు ఈవీఎంలు సీలు వేసిన స్థితిలో ఉన్నాయని చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఈ సంఘటనపై స్పందించింది. పోలింగ్ సమయంలో ఎలాంటి అవకతవకలు లేదా అక్రమాలు జరుగలేదని స్పష్టం చేసింది. రిజర్వ్ ఓటింగ్ యంత్రాలను సకాలంలో జమ చేయడంలో విఫలమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# హాంగ్‌కాంగ్ మీడియా టైకూన్ జిమ్మీ లాయ్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష

బీజింగ్: హాంగ్‌కాంగ్ మీడియా టైకూన్ జిమ్మీ లాయ్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. హాంగ్‌కాంగ్ స్థానిక కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. జాతీయ భద్రతా నేరానికి పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. చైనా తన వివాదాస్పద జాతీయ భద్రత చట్టం కింద ఈ శిక్షను విధించింది. హాంగ్ కాంగ్ స్థిరత్వంగా కోసం ఈ శిక్ష తప్పదు అని చైనా చెబుతోంది. జిమ్మీ లాయ్ .. వాస్తవానికి బ్రిటీష్ పౌరసత్వం కలిగి ఉన్నారు. అయితే ఆయన చైనాకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. యాపిల్ డెయిలీ పత్రికతో ఆయన చైనాకు వ్యతిరేకంగా ఎన్నో కథనాలు రాశారు. ఆ పత్రికలో పనిచేసిన మరో ఆరు మంది మాజీ ప్రతినిధులకు కూడా జైలుశిక్ష విధించారు. ఒక్కొక్కరికి ఆరు నుంచి 10 ఏళ్ల మధ్య శిక్ష పడింది. ప్రో డెమోక్రసీ ఉద్యమ నేతగా లాయ్‌ను గుర్తిస్తారు. కానీ చైనా మాత్రం ఆయన్ను దేశద్రోహిగా భావిస్తున్నది. 78 ఏళ్ల జిమ్మీ లాయ్‌పై అనేక కేసులు ఉన్నాయి. స్వేచ్ఛగా ఉన్న సిటీపై.. చైనా వత్తిడి తెచ్చినట్లు తన పత్రికలో కథనాలు రాశారు. విదేశీ శక్తులతో కలిసి దేశద్రోహానికి, కుట్రకు పాల్పడినట్లు జిమ్మీపై ఆరోపణలు ఉన్నాయి. తనపై నమోదు అభియోగాలు వాస్తవం కాదని ఆయన వాదించారు. గత డిసెంబర్‌లో ఆయన్ను దోషిగా తేల్చారు.



# కరీంనగర్ లో కాషాయ ప్రభంజనం



**బీజేపీని ఓడించేందుకు ఎంఐఎంతో కాంగ్రెస్ రూ.100 కోట్ల డీల్**
**పెద్ద ఎత్తున ఓట్లను కొని గెలవాలని కుట్ర చేస్తున్నయ్**
**కరీంనగర్ లో 'విజయ సంకల్ప ర్యాలీ'లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

కరీంనగర్ ,50 వేల మందితో కాషాయ కార్యకర్తలతో కదం తొక్కిన 'విజయ సంకల్ప ర్యాలీ"జన సంద్రమైన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లో కబడ్డీ ఆట మొదలైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇండియా పేరుతో బీజేపీ, పాకిస్తాన్ పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కలిసి కబడ్డీ ఆటను ప్రారంభించాయన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి 50 సీట్లు ఖాయమని తేలడంతో కబడ్డీ కప్ బీజేపీ గెలుచుకోవడం తథ్యమని తేలడంతో కాంగ్రెస్, ఎంఐఎం మధ్య రూ.100 కోట్ల డీల్ (మ్యాచ్ ఫిక్సింగ్) కుదిరిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసి బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ లోని మీడియా, సోషల్ మీడియాసహా యువకులంతా కుల, మతాలకు అతీతంగా ఒక్కటై కాంగ్రెస్, ఎంఐఎం చేస్తున్న కుట్రలను వివరించి బీజేపీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈరోజు సాయంత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో భారీ ఎత్తున "విజయ సంకల్ప ర్యాలీ" నిర్వహించారు. బీజేపీ తెలంగాణ ఇంఛార్జీ, మహారాష్ట్ర ఐటీ మంత్రి ఆశీష్ షెల్లార్, మాజీ ఎంపీ, సినీ నటి నవనీత్ కౌర్ ముఖ్య ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కరీంనగర్ కలెక్టరేట్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో కనీవినీ ఎరగని రీతిలో వేలాది మంది కాషాయ పగిడీలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అత్యధికంగా మహిళలు పాల్గొనడం, ర్యాలీలో ఆద్యంతం వారు ఉత్సాహంగా నడుస్తూ జై బీజేపీ, జై మోదీ, జైజై బండి సంజయ్ అంటూ చేసిన నినాదాలతో కరీంనగర్ కాషాయ సంద్రమైంది. కరీంనగర్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రతిమ మల్టిప్లెక్స్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర టెంపుల్, అమరవీరుల స్థూపం, పోస్టాఫీస్ మీదుగా టవర్ సర్కిల్ దాకా నిర్వహించిన ఈ ర్యాలీ ఒక ప్రభంజనంగా మారింది. అనంతరం టవర్ సర్కిల్ వద్ద కాషాయ ప్రభంజనాన్ని ఉద్దేశించి బండి సంజయ్, నవనీత్ కౌర్ ప్రసంగించారు. బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....అభివృద్ధి నినాదంతో మేం ప్రజల వద్దకు పోతే కరీంనగర్ ఎన్నికలకు వెళితే ఏం జరుగుతోందో... ఏ విధంగా కాషాయ సంద్రమైందో చూస్తున్నారు కదా... కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ 50 సీట్లు గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోబోతోందని సర్వేలన్నీ తేల్చడంతో కాంగ్రెస్, ఎంఐఎం నేతల వెన్నులో వణుకు మొదలైంది.అందుకే ఒవైసీ నిన్న రాత్రి కరీంనగర్ కు వచ్చి ఎంఐఎం గేర్ మారుస్తుందని మాట్లాడుతున్నడు.అరే ఒవైసీ.. కరీంనగర్ లో ఆల్రెడీ కబడ్డీ ఆట మొదలెట్టినం బేటా.. మా కరినగర ప్రజలంతా... బీజేపీ .. బీజేపి అనే కూత కూస్తున్నారు. బైరి కొస్తున్నారు. ఆ కూత పాత బస్తీదాక వినపడే సరికి భయపడి నువ్వు కరీంనగర్ కి ఉరికొచ్చినవ్ బిడ్డా.. నీకు నీ చెయ్యి పట్టుకుని నడిపిస్తున్న కాంగ్రెస్. . పార్టీకి, కరీంనగర్ లో బండి సంజయ్ కార్పొరేషన్ లో ఆడుతున్న కబడ్డీ ఆట గుర్తొచ్చి.. ఒకరి వెనుక ఇంకొకరు ఇక్కడికి ఉరికొచ్చింద్రు.. కదా..! కరీంనగర్లో బీజేపి ఆడుతున్న కబడ్డీ ఆటకు నీ చోటా బాయి రేవంత్ రెడ్డి ఈడకు రాలేక చొప్పదండి నుండే పారిపోయి నిన్ను పంపిండా?ఈ కబడ్డీ ఆటలో ఇండియా టీం పక్షాన బీజేపీ ఆడుతుంటే... పాకిస్తాన్ టీం పక్షాన కాంగ్రెస్, ఎంఐఎం కలిసి అడుతున్నయ్. బీజేపీ టీంను ఓడించేందుకు నిన్న రాత్రి కాంగ్రెస్, ఎంఐఎం నేతలు రహస్యంగా సమావేశమై రూ.100 కోట్ల (డీల్) మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నరు. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి అయినా సరే ఓట్లు కొనుగోలు చేసి బీజేపీని ఓడించాలని కుట్రకు ప్లాన్ చేశారు. వాళ్లు ఎన్ని కుట్రలు చేసిన ఈనెల 11న జరిగే ఫైనల్ లో బీజేపీ టీం కబడ్డీ కప్ గెలుచుకోవడం తథ్యం. బండి సంజయ్ కు, బిజెపి వాళ్లు వాళ్ల భార్యల కంటే నన్నే ఎక్కువ ఇష్టపడతారని ఒవైసీ మాట్లాడుతున్నడు. అరే ఓవైసీ... నీకు తెలుసా? బీజేపీ నేతలకు కుటుంబం కంటే.. దేశం, ధర్మమే ముఖ్యం.. దుష్ట శిక్షణ కోసం కొన్నిసార్లు ఇంటిని కూడా మర్చిపోతం. రామాయణం లో రాముడికి ఎప్పుడు రావణుడే గుర్తొచ్చాడు కదా.. మహాభారతం లో పాండవులకు కౌరవులే గుర్తొచ్చారు కదా. ఈ బండి సంజయ్ కు కూడా ఒవైసీనే గుర్తుకొస్తున్నడు. రామాయణం, మహాభారతంలో రావణుడు, కౌరవులకు ఏం గతి పట్టిందో ఎంఐఎంకు కూడా అదే గతి పట్టించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదు.నా కరీంనగర్ ప్రజలారా... ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేనుంటా. మీ జెండాలను పక్కన పెట్టండి. అందరూ ఒక్కటై ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండి. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతోంది మోదీ ప్రభుత్వం. ముస్లిం మహిళలు సైతం ఎంఐఎంను ఛీ కొట్టి బీజేపీవైపు నడుస్తుంటే... ఓర్వలేక ఎంఐఎం నేతలు కాంగ్రెస్ తో కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. కరీంనగర్ కార్పొరేషన్, టవర్ సర్కిల్ మీద పొరపాటున మజ్లిస్ పచ్చ జెండా ఉంటే ఎట్లుంటదో ఆలోచించండి. అదే సమయంలో ఈ కార్పొరేషన్, టవర్ సర్కిల్ పై కాషాయ జెండా రెపరెపలాడుతుంటే ఎంతటి కనువిందు చేస్తుందో ఆలోచించాలని కోరుతున్నా.మున్సిపల్ ఎన్నికలకు ఇంకా ఉన్నది రెండ్రోజులే. మీడియా, సోషల్ మీడియా కార్యకర్తలతోపాటు యువకులంతా ఈ రెండ్రోజుల సమయం మాకు ఇవ్వండి. రాజకీయాలకు అతీతంగా బీజేపీని గెలిపించండి. ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేను ఉంటా. వాడవాడలా, బూత్ బూత్ లో తిరిగి ప్రతి ఒక్కరినీ కలిసి కాంగ్రెస్, ఎంఐఎం కుట్రలను, మతం పేరుతో మారణ హోమం సృష్టించడానికి జరుగుతున్న కుట్రలను వివరించండి. బీజేపీని గెలిపించండి.కరీంనగర్ లో కాంగ్రెస్, ఎంఐఎం కలిసి వచ్చినా, కుట్రలు చేసినా ఒక్క సీటు కూడా గెలవలేకపోయిందని నిరూపించండి. నరేంద్రమోదీ ఎదుట గల్లా ఎగరేసి చెప్పుకునే అవకాశం ఇవ్వండి. కులాలు, వర్గాలు, వర్ణాల, డివిజన్ల పేరుతో విడిపోతే పచ్చ పార్టీ గెలిస్తే కరీంనగర్ పరిస్థితి ఎట్లుంటదో ఒక్కసారి ఆలోచించండి. ఈ నెల 11 న జరిగే పోలింగ్ నాడు దేశాన్ని, ధర్మాన్ని, మన హిందూ సమాజాన్ని గుర్తు చేసుకుని కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నా..

# టూ టైర్ సిటీస్ లో రియల్

హైదరాబాద్, ఫిబ్రవరి 9, (న్యూస్ పల్స్)తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన టైర్-2 నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వరంగల్, కరీంనగర్, తిరుపతి వంటి నగరాల్లో ఓపెన్ ప్లాట్ల వ్యాపారం గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 15 శాతం వృద్ధిని నమోదు చేసింది. హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో ధరలు సామాన్యులకు అందుబాటులో లేకపోవడం, ఐటీ , పారిశ్రామిక రంగాలు ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తుండటంతో పెట్టుబడిదారులు ఇప్పుడు ఈ ప్రాంతాల వైపు మొగ్గు చూపుతున్నారు.ముఖ్యంగా మధ్యతరగతి వర్గాల వారు భవిష్యత్తు అవసరాల కోసం ఈ నగరాల శివార్లలో ప్లాట్లు కొనడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా ఎదుగుతున్న వరంగల్‌లో రియల్ ఎస్టేట్ బూమ్ కనిపిస్తోంది. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ,వరంగల్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ వార్తలు ఇక్కడి భూముల ధరలకు రెక్కలు తెచ్చాయి. కరీంనగర్‌లో ఐటీ టవర్లు, పర్యాటక రంగ అభివృద్ధి వల్ల పట్టణ సరిహద్దులు వేగంగా విస్తరిస్తున్నాయి. గతంలో కేవలం వ్యవసాయ భూములుగా ఉన్న ప్రాంతాలు నేడు డీటీసీపీ అనుమతి పొందిన లేఅవుట్లుగా మారుతున్నాయి. ఇక్కడ గత ఏడాదితో పోలిస్తే ప్లాట్ల అమ్మకాల్లో సుమారు 14 నుంచి 16 శాతం వరకు ధరల పెరుగుదల కనిపించడం గమనార్హం.ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి లో కూడా ఇదే విధమైన ట్రెండ్ కొనసాగుతోంది. ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో పాటు, అక్కడ ఏర్పాటవుతున్న కొత్త టౌన్‌షిప్‌లు ,పారిశ్రామిక కారిడార్లు రియల్ ఎస్టేట్ వృద్ధికి ప్రధాన కారణమయ్యాయి. తిరుపతి-మదనపల్లి , తిరుపతి-చెన్నై హైవేల వెంట వెలుస్తున్న ఓపెన్ ప్లాట్ వెంచర్లకు డిమాండ్ భారీగా పెరిగింది.ఈ నగరాల్లో 15 శాతం వృద్ధి నమోదు కావడానికి మెరుగైన కనెక్టివిటీ ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్లు, అండర్ పాస్లు ,మెరుగైన డ్రైనేజీ వ్యవస్థలు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పెంచాయి. అపార్ట్‌మెంట్ల కంటే ఓపెన్ ప్లాట్లపై పెట్టుబడి పెడితే తక్కువ కాలంలోనే ఎక్కువ లాభం వస్తుందని భావించడం కూడా ఈ రంగం పుంజుకోవడానికి కారణం.

# ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ ప్రమాదం..

**అన్నీ అనుమానాలే**

హైదరాబాద్, ఫిబ్రవరి 9, (న్యూస్ పల్స్)హైదరాబాద్‌లోని స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ లో జరిగిన అగ్నిప్రమాదం సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్ విభాగం పూర్తిగా దగ్ధమవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్, గతంలో ప్రకంపనలు సృష్టించిన ఓటుకు నోటు కేసులకు సంబంధించిన అత్యంత కీలకమైన డిజిటల్ సాక్ష్యాలు, ఆడియో రికార్డింగ్‌లు ఈ ల్యాబ్‌లోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ కీలక సాక్ష్యాలన్నీ కాలిపోయాయన్న ప్రచారం జరుగుతోంది.పోలీసులు ధృవీకరించడం లేదు కానీ.. కీలక కేసుల సాక్ష్యాలు కాలిపోయాయని చెబుతున్నారు. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్‌లు, నిందితుల నుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ పరికరాల విశ్లేషణ ప్రక్రియ ప్రస్తుతం ఈ ల్యాబ్‌లోనే కొనసాగుతోంది. అలాగే, ఓటుకు నోటు కేసులో కీలకమైన వాయిస్ శాంపిల్స్ నివేదికలు కూడా ఇక్కడే భద్రపరిచినట్లు సమాచారం. అకస్మాత్తుగా కంప్యూటర్ ల్యాబ్‌లోనే మంటలు చెలరేగడం, ఇతర విభాగాల కంటే డేటా సెంటర్ ఉన్న ప్రాంతంలోనే నష్టం ఎక్కువగా జరగడంతో.. సాక్ష్యాలను రూపుమాపడానికి ఎవరైనా కావాలనే ఈ ప్రమాదానికి పాల్పడ్డారా? అనే కుట్ర కోణం పై పోలీసులు లోతుగా విచారిస్తున్నారుసాక్ష్యాలు బుగ్గిపాలు కావడం వల్ల ఈ ప్రతిష్టాత్మక కేసుల విచారణ గందరగోళంలో పడే అవకాశం ఉంది. డిజిటల్ డేటాకు బ్యాకప్ లేకపోతే, నేరస్తులను కోర్టులో బోనులో నిలబెట్టడానికి అవసరమైన శాస్త్రీయ ఆధారాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. క్లూస్ టీమ్ ,ఐటీ నిపుణులు కాలిపోయిన హార్డ్ డిస్క్‌ల నుంచి కనీసం కొంత సమాచారాన్నైనా రికవరీ చేయగలమా అనే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

# ఇక ఇవాళ్టి నుంచి గ్రేటర్ 3 కార్పొరేషన్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 9, (న్యూస్ పల్స్)300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?(జీహెచ్ఎంసీ)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదీన మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా కార్పొరేషన్లు ఏ విధంగా ఏర్పాటు కానున్నాయి? వాటి పేర్లు ఏంటి? ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు హైదరాబాద్? నగరవాసుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవనుండటంతో తర్వాత నగర పాలన ఏ విధంగా ఉండనుందనేటువంటి చర్చ ప్రస్తుతం జరుగుతోంది.17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన : భాగ్యనగరంలో? 17 ఏళ్ల తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు మేయర్‌కు సమాన హోదాలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4వ తేదీ నుంచి 2009 డిసెంబరు 4వ తేదీ వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఆయనకు ముందు అంటే 12 మున్సిపాలిటీలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, స్పెషల్ ఆఫీసర్?గా సి.వి.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16వ తేదీ నుంచి 2008 సెప్టెంబరు 4వ తేదీ వరకు పని చేశారు.పాత జీహెచ్ఎంసీలో రమారమి కోటి మంది జనాభా ఉండేది. ప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధిలో 1.34కోట్ల మంది జనాభా ఉంది. అప్పుడు 150 డివిజన్లు ఉండగా డివిజన్ల పునర్విభజనలో భాగంగా అవి 253కు పెరిగాయి. పాత నగరంలో జనాభా అధికంగా ఉన్నందువల్ల డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయినట్లుగా అధికారులు వివరిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో విలీనమైన 27 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో జనాభా అంతంతమాత్రమే. పాత గ్రేటర్ హైదరాబాద్?తో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి.గతేడాది డిసెంబరు 3వ తేదీన జీహెచ్ఎంసీ 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లతో అతిపెద్ద నగరపాలక సంస్థగా ఆవిర్భవించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీని 70లక్షల జనాభాతో కూడిన 6 జోన్లకు పరిమితం చేసి సగటున 35 లక్షల జనాభా ఉండేవిధంగా మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను 3 జోన్ల చొప్పున ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.

జీహెచ్ఎంసీ కార్పొరేషన్? : శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, ఖైరతాబాద్, గోల్కొండ, సికింద్రాబాద్

మల్కాజిగిరి కార్పొరేషన్ (ఎంఎంసీ) : మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్

సైబరాబాద్ కార్పొరేషన్ (సీఎంసీ) : కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్

: రాజధాని హైదరాబాద్ నగర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. దీనిలో భాగంగానే బాహ్యవలయ రహదారి(ఓఆర్?ఆర్) పరిధిలో ఉన్న 27 పురపాలికలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేసింది. దాంతో ఓ దశలో జీహెచ్ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ కానుందనే ప్రచారం జరిగింది. కానీ, పరిపాలనా సౌలభ్యం కోసం దీన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలన సజావుగా సాగేందుకు హైదరాబాద్ పరిధిలో పోలీసు, పురపాలక శాఖల సరిహద్దులు ఒకేవిధంగా ఉండేలా చూడాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవలే రాజధాని పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించింది. హైదరాబాద్ పరిధిని పెంచడంతో పాటు రాచకొండను మల్కాజిగిరిగా మార్చనున్నట్లుగా సమాచారం.

# 17వ వార్డులో ముమ్మర ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య

**నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించండి.**
**వార్డ్ అభివృద్ధికి సహకరించండి.**

సూర్యాపేట. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య ముమ్మర ప్రచారం చేస్తూ గడప గడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ, మీ అందరి ఆదరాభిమానాలతో నాకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని, వార్డు అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున మున్సిపల్ నుండి నిధులను తీసుకువచ్చి మన వార్డు అభివృద్ధికి నా వంతు కర్తవ్యంగా పాటుపడతానని, మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, నేను మన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలు తెలుసుకుంటూ, వార్డు ప్రజల కు ఏమేమి అవసరాలు ఉన్నవో సుదీర్ఘంగా సమీక్ష చేసి 17వ వార్డు లో గల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ కాలవలు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం ఉన్న కొలది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, వికలాంగులకు, వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రావటానికి ప్రయత్నం చేస్తానని, నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తారని మీ తోపుట్టుగా మీకు పేరు పేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్,సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రహదారులు అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సనత్ నగర్ డివిజన్ లో మూడు ప్రాంతాలలో ఒక కోటి 68 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బి టి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ముందుగా రవీంద్ర నగర్ పార్క్ వద్ద 16 లక్షల రూపాయల వ్యయంతో, నెహ్రూ నగర్ పార్క్ వద్ద 75 లక్షల రూపాయల వ్యయంతో, సనత్ నగర్ బస్టాండ్ వద్ద 77 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. నెహ్రూ నగర్ లోని ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మికంగా సందర్శించి మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా?, రోజు ఎంత మంది వైద్యం కోసం హాస్పిటల్ కు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 కు ముందు నియోజకవర్గ పరిధిలోని రహదారులు సక్రమంగా లేకపోవడం, నిత్యం రోడ్లపై మురుగు నీరు ప్రవహించి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. 2014 లో తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వ హయాంలో సుమారు 900 కోట్ల రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. మెయిన్ రోడ్లు, కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా అన్ని రహదారులను కోట్లాది రూపాయలను ఖర్చు చేసి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం ముందు ఉన్న రోడ్డు ఇరుకుగా ఉండి వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో కనకదుర్గమ్మ దేవాలయం నుండి ఫతే నగర్ ఫ్లై ఓవర్ వరకు విశాలమైన రోడ్డును నిర్మించడమే కాకుండా డివైడర్లను నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇదే కాకుండా 60 ఫీట్ రోడ్డు, ఫతే నగర్ ఫ్లై ఓవర్ నుండి ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ వరకు కూడా తాను వచ్చిన తర్వాతనే రోడ్ల విస్తరణ పనులు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ట్రాఫిక్ పెరిగిపోవడం వలన ఫతే నగర్ ఫ్లై ఓవర్ పై తరచూ వాహనాలు నిలిచిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ, సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం 100 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులకు నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంఖుస్థాపన చేసినట్లు వివరించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పనులను రద్దు చేసిందని చెప్పారు. తాను నిత్యం ప్రజల ప్రజల మధ్య ఉంటూ వారి అవసరాలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, అమీర్ పేట సర్కిల్ ఆఅ సుజాత, ఆఇ మహేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ హిందూజా, శానిటేషన్ ఆఇ వెంకటేష్, ఎలెక్ట్రికల్ ంఇ శంకర్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు పార్థసారధి, రమేష్ గౌడ్, అర్జున్ గౌడ్, జమీర్, సమి ఉల్లా తదితరులు పాల్గొన్నారు.



ఇయ్యాల తెలంగాణ
మంగళవారం 10-02-2026

# మీ గుండె కవాటాల్లో ఏదైనా ట్రబుల్ ఉంటే శరీరంలో కనిపించే లక్షణాలు, నిర్లక్ష్యం చేయొద్దు



ఈ రోజుల్లో గుండెకి సంబంధించిన వ్యాధులు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. వీటిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతక పరిస్థితులు తలెత్తవచ్చు. అలాంటి సమస్యల్లో గుండె కవాటాలకి సంబంధించిన వ్యాధులు కూడా ఉన్నాయి. చాలా మంది దీనిని సకాలంలో గుర్తించలేరు. దీన్ని ముందుగానే గుర్తించడం వల్ల జీవిత కాలం, నాణ్యత రెండూ మారవచ్చు.


భారదేశంలో దాదాపు 28 శాతం మరణాలకు గుండె జబ్బులు కారణం. అయితే, గుండెకి సంబంధించిన చాలా జబ్బుల్లో లక్షణాలు ముందుగా కనిపించవు. అలాంటి వాటిలో గుండె కవాటాల జబ్బు కటి. ప్రతి ఏడాది దాదాపు 2.87 మిలియన్ల మంది భారతీయులు హృదయ సంబంధ కారణాల వల్ల మరణిస్తున్నారు. భారతదేశంలో ప్రామాణిక మరణాల రేటు 100,000కు 282 వద్ద ఉంది. ఇది ప్రపంచ సగటు 233 కంటే చాలా ఎక్కువ.గుండె కవాట వ్యాధులను చాలా మంది హార్ట్ ఎటాక్ అని భావిస్తారు. అయితే, ఇవి వేరు అని నిపుణులు అంటున్నారు. గుండెలో నాలుగు కవాటాలు ఉంటాయి. ఈ కవాటాల్లో ఒకదానిలో కూడా సమస్య ఉంటే, దానిని గుండె కవాట వ్యాధి అంటారు. గుండెలోని నాలుగు కవాటాలు సరైన దిశలో రక్త ప్రవాహానికి సాయపడతాయి. అయితే, కొన్ని సందర్భాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కవాటాలు సరిగ్గా పంప్ చేయకపోవచ్చు.ఫలితంగా, శరీరంలోని ప్రతి భాగానికి రక్తం సరిగ్గా ప్రవహించదు. ఈ పరిస్థితి శరీరానికి మంచిది కాదు. భారతదేశంలో గుండె కవాటాల వ్యాధుల సమస్య ఎక్కువగా ఉంది. రుమాటిక్ గుండె జబ్బులు మిట్రల్, బృహద్ధమని కవాటాల్ని దెబ్బతీస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నట్టు డాక్టర్ తెలిపారు. ఇది తరచుగా బాల్యంలో చికిత్స చేయని స్ట్రెప్టోకోకల్ గొంతు ఇన్ఫెక్షన్లతో ప్రారంభమవుతుంది. సంవత్సరాల తరువాత యుక్తవయస్సులో శ్వాస ఆడకపోవడం లేదా అలసటగా కనిపిస్తుంది.?అదే సమయంలో మన దేశంలోని పట్టాణాల్లో క్షీణించిన కవాటాల వ్యాధిలో స్థిరమైన పెరుగుదల కనిపిస్తోంది. అధిక రక్తపోటు దాదాపు 30 శాతం మంది వయసు పైబడ్డవారిని ప్రభావితం చేస్తుంది. ఇందులో పొగాకు వినియోగం శాతం 13గా ఉంది. ఎక్కువ ఆయుర్దాయం, జీవక్రియ రుగ్మతలు ఈ వ్యాధికి కారకాలుగా నిలిచాయి. పట్టణాల్లో ఈ వ్యాధులు ఎక్కువగా జీవనశైలిలో మార్పుల వల్ల వస్తున్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో రుమాటిక్ ఫీవర్ ప్రధాన కారణం.

1అలసట: ఏదైనా గుండె జబ్బులో అలసట అనేది అత్యంత సాధారణ లక్షణాల్లో ఒకటి. అదేవిధంగా, గుండె కవాట వ్యాధి ఉన్న రోగులు తక్కువ శారీరక శ్రమతో కూడా అలసిపోవచ్చు. కొన్నిసార్లు, వారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కూడా రావచ్చు. చిన్న చిన్న పనులకే అలసట, బలహీనత వంటి సమస్యలు రావచ్చు.

పాదాలు లేదా చీలమండల వాపు: ఈ వ్యాధుల్లో పాదాలు లేదా చీలమండల వాపు కూడా గమనించవచ్చు. ప్రారంభ రోజుల్లో చాలా మంది ఈ వాపును పట్టించుకోకపోవచ్చు. పాదాల్లో వాపు కనిపించిన వెంటనే అలర్ట్ అవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఛాతీ నొప్పి: గుండె కవాట వ్యాధి ఉన్న రోగులు నిరంతర ఛాతీ నొప్పిని అనుభవించవచ్చు. అంతేకాకుండా గుండె దడ పెరగొచ్చు.





తల తిరగడం: ప్రారంభ సంకేతాల్లో తలతిరగడం కూడా ఒక కారణమవుతుంది. బలహీనతతో పాటు తలతిరగడం కనిపిస్తే అలర్ట్ అవ్వాలని డాక్టర్ సూచిస్తున్నారు.

క్రమరహిత హృదయ స్పందనలు: వేగంగా నడిచినప్పుడు లేదా మెట్లు ఎక్కినప్పుడు క్రమరహిత హృదయ స్పందనలు గమనిస్తే అలర్ట్ అవ్వాలని డాక్టర్ సూచిస్తున్నారు.



వయసు పెరిగే కొద్దీ గుండె కవాట వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

ఆహారపు అలవాట్లు సరిగా లేకపోతే, ఈ వ్యాధి వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది.

కుటుంబంలో ఎవరికైనా కొరోనరీ హార్ట్ డిసీజ్ ఉంటే.. ఈ వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

అనారోగ్యకరమైన ఆహారం, ధూమపానం, ఊబకాయం మొదలైన చెడు అలవాట్లు గుండె కవాటాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతాయి.

అధిక రక్తపోటు, మధుమేహం, ఆటో ఇమ్యూన్ వ్యాధులు కూడా ఈ ప్రమాదాన్ని పెంచుతున్నాయి.


క్యాన్సర్ చికిత్స కూడా గుండెను ప్రభావితం చేస్తుంది.

గత దశాబ్దంలో ఈ వ్యాధులకు సంబంధించి పురోగతి వేగంగా అభివృద్ధి చెందుతుందని డాక్టర్ అంటున్నారు. సర్జికల్ వాల్వ్ రిపేర్, రిప్లేస్‌మెంట్ వంటి చికిత్స విధానాలు చాలా మంది ప్రాణాల్ని కాపాడుతున్నాయి. వృద్ధులు ఇన్వాసివ్ కాథెటర్ ఆధారిత చికిత్స ఫలితాల్ని మారుస్తున్నాయి. కాథెటర్ ఆధారిత మిట్రల్ వాల్వ్ చికిత్స కూడా పుంజుకుంటుంది. ఈ చికిత్స విధానాలు జీవిత నాణ్యతను మెరుగుపరుస్తున్నాయి.

అయితే, చాలా మందికి ఈ చికిత్సలు అందుబాటులో లేవు. అధిక ఖర్చులు, ఆలస్యమైన గుర్తింపు ప్రయోజానాల్ని పరిమితం చేస్తున్నాయి. చిన్న చిన్న పట్టణాల్లో చాలా మంది రోగులకు శస్త్రచికిత్స ఏకైక ఎంపికగా ఉంది. నాన్-కమ్యూనికబుల్ కోసం ప్రభుత్వ కార్యక్రమాలు అవగాహ కల్పిస్తున్నాయి.

ఇప్పటికీ గుండె కవాట వ్యాధుల మీద చాలా మందికి సరైన అవగాహన లేదు. బాల్యంలో వచ్చే ఇన్ఫెక్షన్లను ఈ జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. సమాధానం అధునాతన సాంకేతికతలో లేదు. సకాలంలో గుర్తించడంలో ఉంది. దీన్ని ముందుగానే గుర్తించడం వల్ల జీవిత నాణ్యత రెండూ మారవచ్చు

# కాళ్ల నొప్పులు, పగుళ్లు ఇబ్బంది పెడుతున్నాయా,






మనంధరించే పాదరక్షలు కేవలం అందం కోసమే కాదు, పాదాల రక్షణ కోసం కూడాఅని గుర్తుంచుకోవాలి. చాలా మంది నడుస్తున్నప్పుడు లేదా నిలబడినప్పుడు పాదాల నొప్పులతో ఇబ్బంది పడుతుంటారు. ఇటువంటి ఇబ్బందులకు ప్రధాన కారణం తప్పుడు పాదరక్షలు ఎంచుకోవడమే.

చాలా మందిని వేధించే ప్రధాన సమస్య కాళ్ల పగుళ్లు. పగుళ్లు ఉన్నప్పుడు గాలి తగిలితే మంచిదని భావించి వెనుక భాగం తెరిచి ఉండే చెప్పులు వాడుతుంటారు. కానీ డాక్టర్ ప్రియాంక రెడ్డి అలా చేయవద్దని చెబుతున్నారు. కాళ్ల పగుళ్లు ఉన్నవారు వెనుక వైపు కవర్ చేయబడి ఉన్న సాండల్స్ లేదా షూస్ వాడటం వల్ల పాదం మీద ఒత్తిడి తగ్గుతుందని ఆమె వివరించారు. ఇటువంటి వారు వాడే పాదరక్షల సోల్ మరీ మెత్తగా లేదా మరీ గట్టిగా ఉండకూడదు. మధ్యస్థంగా ఉండి పాదానికి కుషన్ సపోర్ట్ ఇచ్చేలా ఉండాలి. ఫ్లిప్‌ఫ్లాప్స్, హై హీల్స్ వాడటం వల్ల పగుళ్లు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. కొందరికి పాదం అడుగు భాగం వంపు లేకుండా చదునుగా ఉంటుంది. దీనినే ఫ్లాట్ ఫుట్ అంటారు. వీరు సాధారణ చెప్పులు వాడితే పాదం అడుగున విపరీతమైన నొప్పి వస్తుంది. ఇటువంటి వారు ఖచ్చితంగా 'ఆర్చ్ సపోర్ట్' ఉన్న పాదరక్షలు ధరించాలి. నడకను నియంత్రించే 'మోషన్ కంట్రోల్' ఫీచర్ ఉన్న షూస్ వీరికి ఎంతో మేలు చేస్తాయి. మీరు ఇప్పటికే వాడుతున్న షూస్‌లో కూడా ప్రత్యేకంగా దొరికే ఆర్చ్ సపోర్ట్ స్లిప్-ఆన్స్‌ను అమర్చుకోవచ్చు. పాదాలకు ఎక్కువగా చెమట పట్టడం వల్ల దుర్వాసన రావడమే కాకుండా చర్మ వ్యాధులు సంభవించవచ్చు. ఇటువంటి సమస్య ఉన్నవారు గాలి ప్రసరణ బాగా ఉండే షూస్ ధరించాలి. తేమను పీల్చుకునే గుణం ఉన్న మెటీరియల్‌తో తయారైన పాదరక్షలు వీరికి ఉత్తమం. చెమటను అలాగే ఉంచే ప్లాస్టిక్, రబ్బర్ చెప్పులను వీలైనంత వరకు నివారించాలి. లేదంటే పాదాల వేళ్ల మధ్య ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.పాదాల వేళ్ల మధ్య దురద, పగుళ్లు ఉంటే అది ఫంగల్ ఇన్ఫెక్షన్ కావచ్చు. ఇలాంటప్పుడు మొదట చర్మ వ్యాధి నిపుణులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. చికిత్స సమయంలో పాదాలు తేమ లేకుండా పొడిగా ఉండాలి. అందుకే ఓపెన్ సాండల్స్ వాడటం మంచిది. ఇక ఆనెలు ఉన్న వారు చాలా జాగ్రత్తగా ఉండాలి. బిగుతుగా ఉండే చెప్పులు వేసుకోవడం వల్ల పాదం మీద ఒత్తిడి పెరిగిఆనెలుతీవ్రమవుతాయి. పాదాలకు ఎక్కడా రాపిడి కలగకుండా ఉండేలా వెడల్పాటి ముందరి భాగం ఉన్న షూస్ ఎంచుకోవాలి.



# కోలన్ క్యాన్సర్ రిస్క్‌ని తగ్గించే పండ్లు, రెగ్యులర్‌గా తింటే చాలా మంచిది



గట్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడం మన మొత్తం ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతుంది. సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురించి ఒక అధ్యయనం ప్రకారం జనాభా పెరగడం, వృద్ధాప్యం, మానవ అభివృద్ధి కారణంగా 2040 లో ప్రపంచవ్యాప్తంగా 3.2 మిలియన్ల కొత్త కొలొరెక్టల్ క్యాన్సర్ కేసులు పెరిగే అవకాశం ఉందని అంచనా. ఆరోగ్యంగా జీవించడానికి.. మొదటి పునాది మన గట్ హెల్త్ అని చెప్పొచ్చు. అంటే జీర్ణవ్యవస్థ సరిగా పనిచేయడం. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, మనం ప్రతిరోజూ తినే ఆహారం నేరుగా మన గట్ మైక్రోబయోమ్‌ను ప్రభావితం చేస్తుంది. ఇది శరీరంలో ఉండే "మంచి బ్యాక్టీరియా" సమూహం. ఈ మంచి బ్యాక్టీరియా ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించి, కోలన్ క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణనిస్తాయి. సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురించి ఒక అధ్యయనం ప్రకారం జనాభా పెరగడం, వృద్ధాప్యం, మానవ అభివృద్ధి కారణంగా 2040 లో ప్రపంచవ్యాప్తంగా 3.2 మిలియన్ల కొత్త కొలొరెక్టల్ క్యాన్సర్ కేసులు పెరిగే అవకాశం ఉందని అంచనా.హార్వర్డ్‌లో శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి మన పేగు ఆరోగ్యానికి మేలు చేసి కోలన్ క్యాన్సర్ ముప్పును తగ్గించే కొన్ని పండ్లను మనతో షేర్ చేసుకున్నారు. వాటిలో పోషకాలు, ఫైబర్ సమృద్ధిగా ఉండటమే కాదు, జీర్ణక్రియకు మద్దతు ఇచ్చే, ఇన్ఫ్లమేషన్ తగ్గించే, క్యాన్సర్ ముప్పును తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి.



**యాపిల్ పండ్లు తింటే :** యాపిల్‌లోని పెక్టిన్ కంటెంట్ గురించి ప్రత్యేకంగా చెప్పారు. ఇది గట్ బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేసే ఒక రకమైన కరిగే ఫైబర్. పెద్దప్రేగులో పులిసినప్పుడు.. పెక్టిన్ బ్యూటిరేట్ వంటి షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్‌లను (రాఅఈంలు) ఉత్పత్తి చేస్తుంది, ఇవి పెద్దప్రేగు కణాలను క్యాన్సర్‌గా మారకుండా కాపాడతాయి.ఫ్రాంటియర్స్‌లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం ఆపిల్‌ను రోజూ తింటే ఆరోగ్యకరమైన గట్ హెల్త్‌కు మేలు చేస్తుంది. హానికరమైన బ్యాక్టీరియాను తగ్గిస్తుంది. మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ముఖ్యంగా యాపిల్ తొక్కల్లో క్వెర్సెటిన్ ఉంటుంది, ఇది కణాలలో ఆౌం నష్టాన్ని నివారించే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్.



**కివి పండ్లలోని గుణాలు :** పేగు ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో కివీ ఒకటి. దీనిలో ఆక్టినిడిన్ ఉంటుంది, ఇది ప్రోటీన్‌ను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడే సహజ ఎంజైమ్ పరిశోధన ప్రకారం కివీ.. ప్రేగు క్రమబద్ధతను ప్రోత్సహిస్తుంది, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. ఇవి పేగు క్యాన్సర్ రావడానికి ముఖ్య కారణాలు అని చెప్పొచ్చు. ఈ పండులో యాంటీఆక్సిడెంట్లు, ప్రీబయోటిక్‌ల ప్రత్యేక మిశ్రమం. పేగు గోడను బలోపేతం చేస్తాయి, ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తాయి, క్యాన్సర్ ముప్పు తగ్గిస్తాయి.

**సిట్రస్ పండ్లు :** నారింజ, నిమ్మ, ద్రాక్షపండ్లు లాంటి సిట్రస్ పండ్లు రిఫ్రెషింగ్‌గా ఉండటమే కాదు. అవి నేచురల్ డీటాక్స్‌లా పనిచేస్తాయి. సిట్రస్ పండ్లలో ఫ్లేవనాయిడ్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయని డాక్టర్ సేథి అన్నారు. ఇవి పేగుల్లో హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి క్యాన్సర్‌కు ముఖ్యకారణం. ప్రచురించిన అధ్యయనం ప్రకారం సిట్రస్ పండ్లలోని హెస్పెరిడిన్, నరింగెనిన్ వంటి సమ్మేళనాలు పెద్దప్రేగులో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. దానికి మించి, సిట్రస్ పండ్లలోని కరిగే ఫైబర్ గట్ బాక్టీరియాను పోషిస్తుంది, సమతుల్య మైక్రోబయోమ్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది.



ఇయ్యాల తెలంగాణ

మంగళవారం 10-02-2026

# మళ్లీ ఎలక్షన్ ఫీవర్.. స్థానిక సంస్థలకు ఎన్నికలు.

విజయవాడ, ఫిబ్రవరి 9, ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కసరత్తు ప్రారంభమైంది. ఓటర్ల జాబితా తయారీ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. జనవరి ఒకటో తేదీ ప్రామాణికంగా ఓటర్ల జాబితా నవీకరించాలని.. మార్చి 9వ తేదీ నాటికి ఓటర్ల తుది జాబితా ప్రకటించాలని కలెక్టర్లను ఎన్నికల సంఘం ఆదేశించింది. మరోవైపు ఏపీలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగియనుంది. అలాగే గ్రామ పంచాయతీలో పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంది.ఏపీలో మళ్లీ ఎన్నికల హడావిడి మొదలు కానుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. ఒకటి రెండు నెలల్లో ఏపీలోని పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా కొత్త ఓటర్ల జాబితా రూపకల్పన కోసం ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం నోటిఫికేషన్లు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీని వెంటనే ప్రారంభించాలని.. మార్చి నెల 9వ తేదీన ఫోటోలతో సహా ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ నీలం సాహ్ని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సీఈవో కార్యాలయం నుంచి అసెంబ్లీల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఆ వివరాలను సర్వర్లలో రికార్డు చేసింది.మరోవైపు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులకు లాగిన్లు ఇచ్చారు. ఈ లాగిన్ల ద్వారా జాబితాలు సేకరించుకుని.. వాటిలో నుంచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగానే ఓటర్ల జాబితా తయారు చేయనున్నట్లు తెలిపింది. 2026 జనవరి ఒకటో తేదీని ప్రామాణికంగా తీసుకుని ఓటర్ల జాబితా అప్ డేట్ చేయాలని సూచించింది.ఏపీలో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. 87 నగర పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగుస్తుంది. ఇక 36 పట్టణ స్థానిక సంస్థలలో కోర్టు కేసులు, ఇతర కారణాలతో ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలోనే ఈ రెండూ కలిపి 123 పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.వీటిలోని వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితా తయారు కానుంది. అలాగే ఏపీలోని 13,098 పంచాయతీల పదవీ కాలం ఏప్రిల్ రెండో తేదీతో ముగియనుంది. 253 పంచాయతీల్లో వివిధ కారణాలతో ఎన్నికలు నిర్వహించలేదు. తాజాగా మొత్తంగా 13,351 పంచాయతీలలోనూ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయనున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి

# టీడీపీలో ఫైర్ బ్రాండ్ మహిళా లీడర్లు

విజయవాడ, ఫిబ్రవరి 9,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ విజయ పరంపరకు మహిళా నేతలు నేడు అసలైన పిల్లర్లుగా నిలుస్తున్నారు. ముఖ్యంగా రెడ్డప్పగారి మాధవీరెడ్డి, మంత్రి సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మంత్రి సంధ్యారాణి వంటి నేతలు నేడు అసెంబ్లీలోనూ, బయటా తమ గళాన్ని వినిపిస్తూ ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీరిలో కొందరు రాజకీయ వారసత్వంతో వచ్చినా, మరికొందరు సామాన్యులుగా రాజకీయాల్లోకి వచ్చినా.. తమదైన శైలిలో అరాచక శక్తులపై పోరాడుతూ పార్టీలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు.రాయలసీమ గడ్డపై భూమా అఖిలప్రియ, గౌరు చరిత రెడ్డి వంటి వారు చూపుతున్న తెగువ రాజకీయాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లింది. అరాచక పార్టీగా ముద్రపడిన వైసీపీ నాయకుల బెదిరింపులకు వెరవకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవడంలో వీరు ముందుంటున్నారు. అలాగే గౌతు శిరీష, యువ నేత బండారు శ్రావణి శ్రీ వంటి వారు తమ వాగ్ధాటితో, కార్యదక్షతతో మెరుస్తున్నారు. వీరంతా కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న తీరు టీడీపీని మహిళా పక్షపాత పార్టీగా గట్టిగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో వీరు ఎదుర్కొన్న వేధింపులు, పెట్టిన అక్రమ కేసులు వీరిని మరింతగా రాటుదేల్చాయే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గించలేకపోయాయి.చంద్రబాబు నాయుడు దూరదృష్టితో టీడీపీలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యత నేడు ఫలితాలను ఇస్తోంది. నారీ శక్తి ని కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, నిర్ణయాధికారాల్లో భాగస్వాములను చేయడం వల్లే వీరు స్వతంత్రంగా , ధైర్యంగా తమ నిర్ణయాలను వెల్లడించగలుగుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ మహిళా నేతలు చూపిస్తున్న చురుకుదనం సోషల్ మీడియాలో సైతం సెన్సేషన్ సృష్టిస్తోంది. తమ మీద దాడి జరిగినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా.. రెట్టింపు వేగంతో కౌంటర్ ఇస్తూ ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు.ఏపీ రాజకీయాల్లో ఈ మహిళా నేతలు ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. వీరంతా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. టీడీపీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషి, పార్టీకి ఇస్తున్న నైతిక బలం వెలకట్టలేనిది. ధైర్యానికి నిలువుటద్దంలా నిలుస్తూ, ప్రజాసేవలో దూసుకుపోతున్న ఈ మహిళా మణులు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకురాళ్లుగా గుర్తింపు పొందుతున్నారు. అరాచకంపై వీరు సాగిస్తున్న ఈ ధర్మ యుద్ధం రాష్ట్ర ప్రగతికి , మహిళా సాధికారతకు ఒక గొప్ప నిదర్శనం.

# స్థానిక ఎన్నికలు బహిష్కరణ ఆలోచనలు?

విజయవాడ, ఫిబ్రవరి 9, ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. మున్సిపల్, పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియగానే, వాటిని స్పెషల్ ఆఫీసర్ల పాలనలోకి వెళ్లనివ్వకుండా వెంటనే ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు. ముందుగా గ్రామ పంచాయతీలకు, ఆపై పరిషత్ ఎన్నికలకు, చివరగా మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేలా షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రతిపక్ష వైసీపీని తీవ్ర ఆందోళనలోకి నెట్టింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ ఎన్నికలు వైసీపీకి పెను సవాలుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ క్యాడర్ ఇంకా కోలుకోలేదు. ఈ తరుణంలో ఎన్నికలకు వెళ్తే పరాభవం తప్పదనే భయం పార్టీ నేతల్లో కనిపిస్తోంది. ఇప్పటికే పార్టీలోని కొన్ని వర్గాలు ఈ ఎన్నికలను బహిష్కరించాలనే ఒకసారి ఎన్నికలను బహిష్కరిస్తే గ్రామస్థాయిలో క్యాడర్ పూర్తిగా నిస్తేజమైపోతుందని, అది పార్టీ ఉనికికే ప్రమాదమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పోటీ చేస్తే ఓటమి భయం, తప్పుకుంటే క్యాడర్ దూరం.. ఈ విచిత్ర పరిస్థితి నుంచి బయటపడటానికి వైసీపీ న్యాయపోరాటాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని భావిస్తున్నారు. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు లేదా ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కోర్టుల్లో పిటిషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఎన్నికలను వాయిదా వేయడానికి చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టిన అనుభవం ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఎన్నికలను ఆలస్యం చేయడమే శ్రేయస్కరమని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది

# సాఫ్ట్ గా మాధవ్.. ఇక పెరిగేది ఎలా

విశాఖపట్టణం, ఫిబ్రవరి 9, దక్షిణాదిలో ఏపీలో మాత్రమే బీజేపీకి చెప్పుకోదగ్గ స్రెంథ్ లేదు. ఒంటరిగా పోటీ చేస్తే ఒక్క సీటు కూడా వచ్చే సీన్ లేదు. అందుకే కూటమిలో భాగంగా ఉంటూనే..నవ్యాంధ్రలో కమల వికాసం కోసం ఎత్తులు వేస్తున్నారు జాతీయ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించడం తప్ప.. గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణం కోసం, క్యాడర్ బలోపేతం కోసం అధ్యక్షుడిగా మాధవ్ కొత్తగా చేస్తున్నదేమి లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు చేపడుతున్న కొద్దిపాటి యాక్టివిటీకి కూడా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల నుంచి కోఆపరేషన్ లేదని క్యాడర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. 2019లో ఒంటరిగా పోటీ చేసి ఓట్లు తెచ్చుకోవడం తప్ప..ఒక్క సీటు కూడా గెల్వలేకపోయింది బీజేపీ. 2024కు వచ్చే సరికి కూటమిగా జత కట్టి..అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏపీ నుంచి ప్రాతినిధ్యం దక్కించుకుంది.కమలనాథులు.ఇప్పటికంటే ఇంకింత బలంగా..మరింత స్ట్రాంగ్‌గా నిలబడేందుకు సరికొత్త స్ట్రాటజీస్ ప్లే చేస్తున్నారు. అందుకే ఓ చేతిలో బీజేపీ జెండా..ఇంకో చేతిలో కూటమి అజెండాతో..కలిసి నడుద్దామ్. పార్టీ కోసం కష్టపడుదామంటూ ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పిలుస్తున్నారు. కానీ సీనియర్ లీడర్లలో మాత్రం ఆ దూకుడు కనిపించట్లేదట.అదే కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు దూసుకెళ్తున్న స్పీడుగా..కమలనాథులు ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారట. దీంతో ఏపీలో బీజేపీ మినహా మిగతా రాజకీయ పార్టీలన్నీ యాక్టీవ్‌గానే ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. అధికార కూటమి కీలకంగా ఉన్న టీడీపీ..మళ్లీ పవర్‌లోకి రావాలని ఎత్తులు వేస్తున్న వైసీపీ..ఎక్కడా తగ్గట్లేదు. రేపే ఎలక్షన్స్ ఉన్నాయన్నట్లుగా ఆ రెండు పార్టీలు ఎప్పుడూ సూపర్ యాక్టీవ్‌గా ఉంటున్నాయి.జనసేన కూడా అటు పార్టీ నిర్మాణంలోనూ ఇటు పొలిటికల్‌గాను దూకుడు మీదుంది. చివరికి కాంగ్రెస్ పార్టీ కూడా ఏదొక హడావుడి చేస్తూనే ఉంటుంది. పార్టీకి క్యాడర్, లీడర్లు లేకపోయినా షర్మిల చేసే పొలిటికల్ కామెంట్స్ నిత్యం ప్రజల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. కానీ ఏపీలో బీజేపీ మాత్రం అంత యాక్టీవ్‌గా కనిపించట్లేదన్న చర్చ ఉంది.ఏపీలో కూటమిలో భాగస్వామిగా ఉన్నా అటు ప్రభుత్వంలోనూ ఇటు పొలిటికల్ గాను పార్టీ యాక్టివిటీ చాలా తక్కువ. ఇక పార్టీ బలోపేతం కోసం, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బలమైన ప్రయత్నాలేమి జరగడం లేదని కార్యకర్తలే చర్చించుకుంటున్న పరిస్థితి. దీనికి కారణం బీజేపీ కీలక నేతలు సైలెంట్ మోడ్‌లో ఉండటమే అంటున్నారు.కేంద్రంలో అధికారంలో ఉంటూ..చాలా రాష్ట్రాల్లో పవర్‌లో కొనసాగుతూ..ఏపీ ప్రభుత్వంలో కీరోల్ ప్లే చేస్తున్నప్పటికీ..ఏపీలో మాత్రం ఆశించినంతగా కమలం లీడర్లు దూకుడు ప్రదర్శించడం లేదంటున్నారు.

పక్కనే ఉన్న తెలంగాణలో బీజేపీ లీడర్లు అధికారంలోకి వచ్చేది తామేనని చెప్పుకుంటూ..అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌ను ఢీకొడుతూ ముందుకెళ్తుంటే..ఏపీ బీజేపీ లీడర్లు పార్టీని గాలికి వదిలేశారని క్యాడర్ బాణాలు ఎక్కుపెడుతోంది.ఏపీలో బీజేపీకి 12 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఒక ఎమ్మెల్సీతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో ఒక మంత్రి ఉన్నారు. ఏపీ నుంచి గెలిచిన ముగ్గురు బీజేపీ ఎంపీల్లో భూపతిరాజు శ్రీనివాసవర్మ కేంద్రమంత్రిగా ఉన్నారు. వీరికి తోడు పార్టీలో సీనియర్ నేతలు ఉన్నారు. వీరెవరూ పార్టీ బలోపేతం కోసం ప్రత్యేక చొరవ చూపట్లేదని కార్యకర్తలే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేంద్రం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేలా ఎలాంటి యాక్టీవిటీ చేపట్టకపోవడంతో పాటు..పొలిటికల్ ఇష్యూస్‌పై కూడా ఒక్కరూ నోరెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. లీడర్లే సైలెంట్ మోడ్‌లో ఉండటంతో ఏపీ బీజేపీపై ప్రజల్లో చర్చకే ఆస్కారం లేకుండా పోయిందంటున్నారు. అధ్యక్షుడిగా మాధవ్ ఉన్నప్పటికీ ఆయన వాయిస్ పెద్దగా ప్రజలోకి వెళ్లడం లేదనేది రాజకీయ వర్గాల్లో చర్చ.ఇలాంటి పరిస్థితుల్లో మెల్లగా పార్టీని బలోపేతం చేసుకుంటూ పోతే చట్టసభల్లో తమ ప్రాతినిధ్యాన్ని ఇంకా పెంచుకునే అవకాశం ఉంటుంది. కానీ ఆ దిశగా ఏపీ బీజేపీ నేతలు చేస్తున్న ప్రయత్నాలేమి లేవంటున్నారు కార్యకర్తలు. త్వరలోనే స్థానిక, మున్సిపోల్స్ ఎన్నికలు రాబోతున్నాయి. స్థానిక, పురపోరు కోసం పార్టీని సన్నద్ధం చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ద్వితీయ శ్రేణి నేతలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారుఅధికారంతో సంబంధం లేకుండా పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు..నేతలు..ఏపీ బీజేపీ నేతల తీరుపై తీవ్ర అసహనంతో ఉన్న పరిస్థితి. కూటమిలో టీడీపీ, జనసేన తమ పార్టీలను మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తుంటే బీజేపీ లీడర్లు మాత్రం పార్టీని పట్టించుకోవడమే మానేశారన్న విమర్శలు కమలం పార్టీలో కాక పుట్టిస్తున్నాయి.

# డైరక్ట్ ఫైట్ కు కూటమి



తిరుపతి, ఫిబ్రవరి 9,ఏపీ పాలిటిక్స్‌లో కొద్దిరోజులుగా కల్తీ నెయ్యి వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. స్పెషల్ సిట్ సుప్రీంకోర్టుకు రిపోర్ట్ సబ్‌మిట్ చేయడంతో..ఆల్ ఆఫ్ సడెన్‌గా ఏపీ రాజకీయాల్లో అగ్గి రాజుకుంది. అప్పటికే రగులుతున్న ఏపీ పాలిటిక్స్‌లో సిట్ నివేదిక అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. అప్పటినుంచి వివాదం సరికొత్త మలుపు తీసుకుంది. ఏకంగా కూటమిపై వైసీపీ ముప్పేట విమర్శల దాడికి దిగడమే కాదు..జంతువుల కొవ్వు అంటూ చేసిన వ్యాఖ్యలన్నీ తప్పేనని తేలిపోయిందని అటాక్ స్టార్ట్ చేసింది.చంద్రబాబు, పవన్ గతంలో చేసిన కామెంట్స్‌పై ఇప్పుడు దుమ్మెత్తిపోస్తూ వైసీపీ సోషల్ మీడియా, ఆ పార్టీ సానుభూతిపరులు, ఫ్యాన్ పార్టీ ముఖ్య నేతలకు తగ్గేదేలే అంటూ కూటమి టార్గెట్‌గా కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. ఇంతలోనే మాజీమంత్రి అంబటి రాంబాబు నోరు జారడం..ఆయన ఇంటిపై దాడి, వెంటనే అంబటి అరెస్ట్ ఇలా అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయ్. ఈ పరిస్థితుల్లో ఎలా రియాక్ట్ కావాలో..కూటమి పెద్దలకు అర్థం కాని పరిస్థితి. కాస్త టైమ్ తీసుకుని అన్ని విషయాలను గమనించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ అటాక్ మోడ్‌లోకి దిగిపోయారు.ఇదే టైమ్‌లో అధికార కూటమి పార్టీల మధ్య సరికొత్త ఐక్యతకు రూట్ వేశారు. వైసీపీ విమర్శలు, సిట్ రిపోర్ట్, వైసీపీ నేతల ఇళ్లపై దాడి..ఇలాంటి అంశాల మధ్య కాస్త డిఫెన్స్ పడ్డట్లు కనిపించిన టీడీపీ, జనసేన, బీజేపీలు ఎదురుదాడికి దిగాయి. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం భక్తుల సెంటిమెంట్‌కు సంబంధించిన అంశంగానే కాకుండా, రాజకీయ అస్తిత్వ పోరాటంగా మారింది. స్టార్టింగ్‌లో ఈ విషయంలో కొంత తడబడినట్లు కనిపించిన అధికార కూటమి..ఇప్పుడు ఫుల్ అలర్ట్ అయి వైసీపీ అలిగేషన్స్‌కు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఏకంగా కూటమి పార్టీల ముఖ్యనేతల సమావేశం..చంద్రబాబు, పవన్, పీవీఎన్ మాధవ్ మీడియా బ్రీఫింగ్ చూసిన తర్వాత..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో సీరియస్ యాక్షన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోందిసిట్ రిపోర్ట్, సుప్రీంకోర్టు వ్యాఖ్యలను అస్త్రాలుగా చేసుకుని వైసీపీ దూకుడు పెంచింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్లు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి రివర్స్ స్ట్రాటజీ ప్లే చేస్తోంది. కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా గట్టి సమాధానం ఇవ్వకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని..ఉమ్మడిగా మీడియా ముందుకు రావడం కీలక మలుపుగా మారింది. వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయడం కూడా వ్యూహంలో భాగమే అంటున్నారు.గ్రౌండ్ లెవల్‌లో ప్రజలకు కల్తీ జరిగిన తీరును, గత ప్రభుత్వ హయాంలో జరిగిన టెండర్ల ప్రక్రియను వివరించాలని డిసైడ్ అయ్యారట. సిట్ చెప్పిందేంటి..వైసీపీ చేసుకుంటున్న ప్రచారమేంటన్న దానిపై కూడా ప్రజలకు నేరుగా ఎక్స్‌ప్లెయిన్ చేయడంతో పాటు, సోషల్ మీడియాలో విపక్షాలు చేస్తున్న నెగటివ్ ప్రచారాన్ని మూడు పార్టీల ఐటీ విభాగాలు సమన్వయంతో తిప్పికొట్టాలని నిర్ణయం తీసుకున్నారట.సిట్ రిపోర్ట్‌పై వైసీపీ హడావుడి చేస్తోందని, వాళ్ల ప్రచారాన్ని అదే స్థాయితో తిప్పికొట్టేందుకు వ్యూహరచన సిద్ధం చేశారట. ప్రభుత్వం వాయిస్‌గా కంటే కూటమి నేతల గళం బలంగా వినిపిస్తేనే వైసీపీని దూకుడును కంట్రోల్ చేయొచ్చని భావిస్తున్నారట. కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో అసలు నిందితులను వదలొద్దని..స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకునేలా ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారట. ఈ అంశంలో కూటమి పార్టీల మధ్య కోఆర్డినేషన్ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నుంచి త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసి..సమన్వయంతో ముందుకెళ్లాలనే ఆలోచనకు వచ్చారట.మొదట మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్, కందుల దుర్గేశ్‌తో కమిటీ వేయాలని భావించారట. అయితే, ఈ నెల 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండటంతో మంత్రులు బిజీగా ఉంటారన్న ఉద్దేశంతో మూడు పార్టీల నుంచి ముగ్గురు కీలక నేతలతో కమిటీ ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారట. ఓవరాల్‌గా వైసీపీ దూకుడుకు బ్రేకులు వేసేలా..అటాక్ మోడ్‌లో వెళ్లాలనేది కూటమి పెద్దలు ఆలోచనగా చెబుతున్నారు. ఈ ఉమ్మడి పోరాటం కేవలం కల్తీ నెయ్యి అంశానికే పరిమితం కాకుండా, భవిష్యత్‌లో రాజకీయ అంశాలు, ఎన్నికల సమరం.. ఐక్య పోరాటానికి టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది.గత కొద్దిరోజుల నుండి సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా అని తేడా లేకుండా, ఎక్కడ చూసినా తిరుమల తిరుపతి లడ్డు మ్యాటర్ పై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. 2019 వ సంవత్సరం నుండి 2024 వ సంవత్సరం మధ్యలో భక్తులకు ఇచ్చిన లడ్డూ ప్రసాదం లో కల్తీ జరిగిందని కోర్టుకు ూమి 300 పేజీల నివేదిక ఇచ్చింది. ఇంత స్పష్టంగా కల్తీ జరిగింది అనే విషయాన్ని ూమి నివేదిక లో ఇస్తే, ఎక్కడ తమ వైసీపీ పార్టీ కి నష్టం కలుగుతుందో అనే భయంతో ఆ పార్టీ నాయకులూ పెద్ద ఎత్తున మేము తప్పు చేయలేదు, కల్తీ జరగలేదు, ూమి అదే నివేదిక ఇచ్చింది, సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇద్దరూ కూడా భక్తులకు అబద్దాలు చెప్పి మోసాలు చేశారు, వాళ్ళు క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ జగన్ దగ్గర నుండి పార్టీ నాయకుల వరకు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు.అయితే దీనిని కూటమి నాయకులు కూడా సమర్థవతంగా ఉన్న వాస్తవాలను జనాలకు తెలుపుతూ కల్తీ లడ్డు వ్యవహారంలో వైసీపీ నాయకులను తిప్పి కొట్టారు. ఇప్పుడు ఈ ూమి ఇచ్చిన నివేదిక ని నేషనల్ మీడియా కవర్ చేస్తోంది. దీని మీద డిబేట్స్ పెట్టి వైసీపీ పార్టీ ని ఒక రేంజ్ లో ఏకిపారేస్తున్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ఇంకా తమ వైపు తప్పు లేదనే వాదన తీసుకొస్తున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం లో ఖఅ చైర్మన్ గా పని చేసిన వై వీ సుబ్బారెడ్డి మాత్రం తిరుమల లడ్డూ తయారీ కోసం ఉపయోగించిన నెయ్యి లో కల్తీ జరిగింది అనే విషయం వాస్తవమే అని నేషనల్ మీడియా లో నోరు జారడం తో వైసీపీ పూర్తి స్థాయిలో డిఫెన్స్ మోడ్ లోకి వెళ్ళిపోయింది.అయితే పవన్ కళ్యాణ్ అభిమానులు గత వైసీపీ హయం లో లడ్డూ నాణ్యత గురించి భక్తులు సోషల్ మీడియా ద్వారా ట్వీట్స్ రూపం లో ఇచ్చిన ఫిర్యాదులను ఆధారాలతో సహా మళ్లీ బయటకు తీశారు. ఇది ఇప్పుడు సెన్సేషనల్ టాపిక్ గా మారిపోయింది. రసాయనాలు ఉపయోగించిన లడ్డూల ఆకారాలు ఎలా ఉన్నాయో ఈ క్రింది ట్వీట్ లో చూడండి. అవే లడ్డూలు కొన్ని రోజులకు పిండి పిండిగా మారిపోవడం వంటివి కూడా ఆ ఫోటోలో చూపించారు. ఇవన్నీ వై వీ సుబ్బా రెడ్డి దృష్టికి వెళ్లాయి. ల్యాబ్ లో టెస్టులు చేయగా, కల్తీ జరిగింది అంటూ రెండు రిపోర్ట్స్ కూడా వచ్చాయి. కానీ వైసీపీ ఏ మాత్రం పట్టించుకోలేదు. అవే లాదూలను కొనసాగించింది. ఈ వాస్తవాలను చూసిన తర్వాత నెటిజన్స్ వైసీపీ ని తీవ్ర స్థాయిలో తిట్టడం మొదలు పెట్టారు.

# మాటల్లేవా....

గుంటూరు, ఫిబ్రవరి 9, తెలుగు సినిమా ఇండస్ట్రీలో పవన్ కళ్యాణ్ కి చాలా మంచి క్రేజ్ అయితే ఉంది. ఆయన నుంచి వచ్చిన ప్రతి సినిమాలో ఏదో ఒక వైవిధ్యమైతే ఉంటుంది. ప్రతి ప్రేక్షకుడిని థియేటర్ కి రప్పించడం ఆయన కీలకపాత్ర వహిస్తూ ఉంటాడు?అలాంటి పవన్ కళ్యాణ్ నుంచి వచ్చే ప్రతి సినిమా ప్రేక్షకులను మెప్పిస్తుంది. తన అభిమానులు సైతం అతని సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. గత సంవత్సరం ఓజీ సినిమాతో సూపర్ సక్సెస్ ని సాధించిన ఆయన ఈ సంవత్సరం 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు? ఈ సినిమా ఎలా ఉండబోతుంది అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ అటు పాలిటిక్స్ లో బిజీగా ఉంటూనే సినిమాలను చేస్తూనే తన అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తున్నాడు?ఇక ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఇండస్ట్రీలో ఉన్న కొంతమంది నటులతో మాట్లాడటం లేదనే వార్తలు వైరలవుతున్నాయి. బేసిగ్గా పవన్ కళ్యాణ్ ఎవరితో గొడవ పెట్టుకోడు. ప్రొఫెషన్ పరంగా మాత్రం ఆయన ఎవరి పని వాళ్ళు చేసుకుంటే బాగుంటుందనే ఆలోచనలో ఉంటాడు.ఇలాంటి నటుడు తన క్లోజ్ ఫ్రెండ్ అయిన అలీ వైసీపీ పార్టీలోకి వెళ్లి పవన్ కళ్యాణ్ దూషిస్తూ కొన్ని మాటలు మాట్లాడడంతో ప్రస్తుతం ఇప్పటికీ అతనితో పవన్ కళ్యాణ్ మాట్లాడడం లేదట.

# ఆగమ శాస్త్రాలలో అధికారులు జోక్యంచేసుకోవద్దు

నెల్లూరు,ఆగమ శాస్త్రాలలో అధికారులు జోక్యంచేసుకోవద్దని.... పండితుల సూచనల ప్రకారమే పూజాది కైంక ర్యాలు జరగాలని.. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిసూచించారు. మంత్రి నారాయణతో కలిసి నెల్లూరులోని మూలస్థానేశ్వర స్వామి ఆలయ నూతనపాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. స్వామివారినిదర్శించుకున్న మం త్రులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయాల్లో సామాన్య భక్తులకుపెద్దపీట వేయాలని సూచించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటిఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.





# చైనాలో మారుమోగిన 'జనగణమన' ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్‌లో తేజస్విన్ శంకర్ స్వర్ణ విజయం




శత్రుదేశంగా భావించే చైనా నేలపై భారత జాతీయ గీతం మారుమోగింది. చైనాలోని టియాంజిన్ వేదికగా జరిగిన ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026లో భారత అథ్లెట్ తేజస్విన్ శంకర్ అద్భుత ప్రతిభ కనబరిచి పురుషుల హెప్టాథ్లాన్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. మొత్తం ఏడు ఈవెంట్లతో కూడిన ఈ పోటీలో తేజస్విన్ స్థిరమైన ప్రదర్శనతో 5993 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. మెడల్ ప్రదానోత్సవ సమయంలో భారత జాతీయ గీతం 'జనగణమన' వినిపించడంతో అక్కడి వాతావరణం గర్వభావంతో నిండిపోయింది. ఈ విజయంతో తేజస్విన్ శంకర్ తన పాత జాతీయ రికార్డును తానే అధిగమిస్తూ కొత్త రికార్డు సృష్టించారు. 6000 పాయింట్ల మైలురాయిని చేరడానికి కేవలం 7 పాయింట్ల తేడాతో నిలిచిపోయినా, ఆసియా స్థాయిలో స్వర్ణం సాధించడం విశేషంగా నిలిచింది. రెండు రోజుల పాటు సాగిన ఈ హెప్టాథ్లాన్ పోటీల్లో 60 మీటర్ల స్ప్రింట్, లాంగ్ జంప్, షాట్‌పుట్, హైజంప్, 60 మీటర్ల హర్డిల్స్, పోల్ వాల్ట్, 1000 మీటర్ల రన్ వంటి విభాగాలు ఉన్నాయి. ప్రతి ఈవెంట్‌లోనూ తేజస్విన్ నిలకడైన ప్రదర్శన కనబరిచి పాయింట్ల పట్టికలో ముందంజలో కొనసాగారు. ముఖ్యంగా హైజంప్ విభాగంలో సాధించిన అత్యధిక పాయింట్లు ఆయన విజయానికి కీలకంగా మారాయి. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు లభించిన ఏకైక స్వర్ణ పతకం ఇదే కావడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన తేజస్విన్, ఇండోర్ అథ్లెటిక్స్‌లోనూ తన సత్తా చాటుతూ దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చారు. చైనా నేలపై త్రివర్ణ పతాకం ఎగరడంతో పాటు భారత జాతీయ గీతం వినిపించడమే దేశవ్యాప్తంగా క్రీడాభిమానులను ఆనందంలో ముంచెత్తింది. ఈ విజయం భారత అథ్లెటిక్స్‌కు మరో గొప్ప మైలురాయిగా నిలిచింది.

# అతడే మ్యాచ్ విన్నర్: గంగూలీ



హైదరాబాద్: టి20 వరల్డ్ కప్‌లో భారత్‌తో పాక్ ఆడకపోవడం తనకు ఆశ్చర్యానికి గురి చేసిందని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ తెలిపారు. వరల్డ్ కప్ పాక్ ఒక మ్యాచ్ ఆడకపోవడం ఏంటని ప్రశ్నించారు. భారత జట్టు బ్యాటింగ్, బౌలింగ్ విభాగంలో బలంగా ఉందని తెలియజేశారు. అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో నలుగురు బ్యాట్స్‌మెన్లు త్వరగా ఔటయ్యారని, కానీ జట్టు ప్రణాళికను మార్చుకోకూడదని తెలిపారు. టి20ల్లో తొలి బంతి నుంచి బాదుతూనే ఉండాలని, చాలా నెలల నుంచి టీమిండియా బ్యాట్స్‌మెన్లు దూకుడుగానే ఆడుతున్నారని ప్రశంసించారు. ప్రపంచ కప్ సాగే కొలదీ జోరు అందుకుంటుందని, అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ మ్యాచ్ విన్నర్ అని కొనియాడారు. న్యూజిలాండ్ సిరీస్‌తోనే సూర్య ఫామ్‌లోకి వచ్చాడని, ఇదే ఆత్మవిశ్వాసంతో ప్రపంచ కప్‌లో ఆడుతున్నాడని, అమెరికాపై అతడు స్వేచ్ఛగా ఆడాడని పేర్కొన్నారు. అద్భుతమైన షాట్లే అతడిని మ్యాచ్ విన్నర్‌గా నిలబెట్టాయని గంగూలీ తెలియజేశారు.


# హాకీ క్రికెటర్‌కు తీవ్ర గాయం.. ఇటలీపై స్కాట్లాండ్ ఘన విజయం!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో స్కాట్లాండ్ తొలి విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్-సీలో భాగంగా పసికూన ఇటలీతో సోమవారం కోల్‌కతా జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో గెలుపొందింది. స్కాట్లాండ్ ఆల్‌రౌండర్ మైఖేల్ లీస్క్(5 బంతుల్లో 22 నాటౌట్, 4/17) సంచలన ప్రదర్శనతో తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 207 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆ జట్టు ఓపెనర్ జార్జ్ మున్సే(54 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 84) తృటిలో శతకం చేజార్చుకోగా.. బ్రాండన్ మెక్‌ముల్లెన్(18 బంతుల్లో 4 సిక్స్‌లతో 41), మైఖేల్ లీస్క్(5 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 22 నాటౌట్) మెరుపులు మెరిపించారు. ఇటలీ బౌలర్లలో అలీ హసన్, గ్రాంట్ స్టేవర్ట్, జేజే స్మట్స్ తలో వికెట్ తీసారు. అనంతరం ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. బెన్ మానెంటీ(31 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీతో రాణించగా.. హ్యారీ మనేంటి(25 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 37) పర్వాలేదనిపించాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మైఖేల్ లీస్క్(4/17) నాలుగు వికెట్లు తీయగా.. మార్క్ వాట్(2/24) రెండు వికెట్లు పడగొట్టాడు. బ్రాడ్ కర్రీ, ఒలివర్ డేవిడ్సన్, బ్రాడ్ వీల్ తలో వికెట్ తీసారు. వెస్టిండీస్‌తో తొలి మ్యాచ్‌లో ఓడిన స్కాట్లాండ్.. ఇటలీపై సమష్టి ప్రదర్శనతో విజయం సాధించింది. రెండు మ్యాచ్‌ల్లో ఒక విజయంతో గ్రూప్-సీలో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇటలీ కెప్టెన్‌కు తీవ్ర గాయం..తొలి సారి టీ20 ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించిన ఇటలీ క్రికెట్ జట్టుకు తమ అరంగేట్ర మ్యాచ్‌లోనే కోలుకోలేని దెబ్బ తగిలింది. కోల్‌కతాలోని ప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్ మైదానంలో స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇటలీ కెప్టెన్ వేన్ మాడ్సెన్ తీవ్రంగా గాయపడ్డాడు. స్కాట్లాండ్ ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో ఓపెనర్ జార్జ్ మున్సే కొట్టిన షాట్‌ను మిడ్ వికెట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న మాడ్సెన్ స్టన్నింగ్ డైవ్‌తో అడ్డుకునే ప్రయత్నం చేశాడు. అయితే అతని ఎడమ భుజం బలంగా నేలను తాకడంతో డిస్‌లొకేట్ అయ్యింది. తీవ్ర నొప్పితో మాడ్సెన్ మైదానం వీడాడు. అతను మళ్లీ ఫీల్డింగ్‌తో పాటు బ్యాటింగ్ కూడా రాలేదు.




# ఆ బుడ్డోడిని టీమిండియాలోకి తీసుకోండి: కాంగ్రెస్ ఎంపీ

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ డిమాండ్ చేశాడు. అద్వితీయమైన ప్రదర్శనతో అదరగొడుతున్న ఈ 14 ఏళ్ల కుర్రాడిని వీలైనంత త్వరగా భారత సీనియర్ జట్టులోకి తీసుకోవాలని ట్వీట్ చేశాడు. అండర్ 19 ప్రపంచకప్ 2026లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ భారీ శతకంతో చెలరేగిన సంగతి తెలిసిందే. 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 సిక్స్‌లతో 175 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ గెలుచుకున్నాడు. 15 సిక్స్‌లు, 15 ఫోర్లతోనే 150 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురుస్తోంది. వెంటనే వైభవ్ సూర్యవంశీని భారత జట్టులోకి తీసుకోవాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కూడా సోషల్ మీడియా వేదికగా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'వైభవ్ సూర్యవంశీని వీలైనంత త్వరగా ఉన్నత స్థాయి క్రికెట్‌లోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. గతంలో మనం క్రీజులో 14 ఏళ్ల మేధావిని చూశాం. ఆయన పేరు సచిన్ టెండూల్కర్. ఆ సమయంలో మనం ఆయన ఎంతో కాలం వేచి ఉండేలా చేయలేదు.' అని ఒక కమర్షియల్ ప్రకటనలోని వైభవ్ సూర్యవంశీ ఫొటోను షేర్ చేశాడు. సచిన్ తరహాలోనే వైభవ్ సూర్యవంశీకి అవకాశాలు ఇవ్వాలని అభిప్రాయపడ్డాడు. సచిన్ టెండూల్కర్ తన 16 ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 1973లో పుట్టిన సచిన్.. 16 ఏళ్ల వయసులో 1989 పాకిస్థాన్ పర్యటనకు ఎంపికయ్యాడు. సాధారణంగా ఆ వయసు ఆటగాళ్లు ఏజ్ క్రికెట్ ఆడుతారు. కానీ సచిన్‌లోని అపార ప్రతిభను గుర్తించిన నాటి సెలెక్టర్లు వయసుతో సంబంధం లేకుండా జట్టులోకి తీసుకున్నారు. స్కూల్, ఏజ్ క్రికెట్‌లో సచిన్ పరుగుల మోత మోగించాడు. స్కూల్ స్థాయిలో తన సహచర ఆటగాడైన వినోద్ కాంబ్లితో కలిసి సచిన్ నెలకొల్పిన భాగస్వామ్యం ఇప్పటికీ ఓ సెన్సేషన్. రంజీ క్రికెట్‌లో నిలకడగా రాణించడంతో పాటు బ్యాటింగ్‌లో టెక్నిక్, ఫియర్‌లెస్ గేమ్ సెలెక్టర్లను ఆకట్టుకుంది. సచిన్‌ను భారత జట్టులోకి తీసుకోవడం అప్పట్లో సాహోసోపేతమైన నిర్ణయమే.



# భారత్ తో మ్యాచ్ పై పాక్ యూ టర్న్..

లాహోర్, ఫిబ్రవరి9, (న్యూస్ పల్స్)ఫిబ్రవరి 15న భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ ఇప్పటికే నిర్ణయించుకుంది. దీంతో ఈ నిర్ణయం ప్రస్తుతం 2026 టీ20 వరల్డ్‌కప్ మొదలయ్యాక మరోసారి ఉత్కంఠభరితంగా మారింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం బుల్బుల్ కీలక సమావేశం కోసం లాహోర్‌కు వెళ్లాడు. బీసీబీ ? పీసీబీ మధ్య జరగనున్న సమావేశానికి ఇద్దరు ఐసీసీ అధికారులు కూడా లాహోర్‌కు వెళ్తున్నారు. భద్రతా కారణాలు చూపిస్తూ, గ్రూప్ దశ మ్యాచ్‌ల కోసం భారతదేశానికి తమ జాతీయ జట్టును పంపేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ మద్దతుతో) నిరాకరించింది. టోర్నమెంట్ సహ-ఆతిథ్య దేశమైన శ్రీలంకకు తమ మ్యాచ్‌లను మార్చాలని బీసీబీ అధికారికంగా ఐసీసీని కోరింది. అయితే, స్వతంత్ర భద్రతా సమీక్షలో ఎలాంటి ప్రత్యేక ముప్పు లేదని తేలడంతో, అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. జనవరి చివర్లో పాల్గొనాల్సిన గడువు మిస్ కావడంతో, ఐసీసీ బంగ్లాదేశ్‌ను ఈ ద్వైవార్షిక టోర్నమెంట్ నుంచి తప్పించి, గ్రూప్?సీలో స్కాట్లాండ్‌ను చేర్చింది. పాకిస్థాన్ ప్రభుత్వం, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) బంగ్లాదేశ్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించాయి. ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో జరగాల్సిన కీలక మ్యాచ్‌ను బహిష్కరించాలని జాతీయ జట్టుకు ఆదేశించినట్లు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధృవీకరించిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌ను టోర్నమెంట్ నుంచి తప్పించడం "అన్యాయం", "రాజకీయ ప్రేరేపిత నిర్ణయం" అని పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నక్వీ విమర్శించారు. భద్రతపై అనుమానాలు ఉన్న చోట ఆడమని ఏ క్రికెట్ బోర్డుపై ఒత్తిడి తేవడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. బుల్బుల్ ? నక్వీ సమావేశం ప్రస్తుత గొడవకు ఫుల్ స్టాప్ పెట్టడమే లక్ష్యంగా జరగనుంది. ఆ తర్వాత ఇరు దేశాల బోర్డులు కలిసి ఐసీసీ అధికారులతో సమావేశమై ఏకాభిప్రాయంతో తమ వాదనను వినిపించనున్నట్లు తెలుస్తోంది. క్రికెట్ ప్రపంచం మొత్తం ఈ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తోంది. టోర్నమెంట్‌లో అత్యంత భారీ వాణిజ్య విలువ కలిగిన భారత్ ? పాకిస్థాన్ మ్యాచ్‌కు కేవలం వారం రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, టోర్నమెంట్ ప్రతిష్టకు భంగం కలగకుండా అన్ని పక్షాలను సంతృప్తిపరిచే పరిష్కారం కనుగొనాల్సిన ఒత్తిడి ఐసీసీపై భారీగా ఉంది. భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించే ప్రణాళికను కొనసాగిస్తే తీవ్ర శిక్షలు తప్పవని ఐసీసీ ఇప్పటికే పీసీబీని హెచ్చరించింది. భారీ ఆర్థిక జరిమానాలు, పాయింట్ల కోల్పోవడం నుంచి భవిష్యత్తు అంతర్జాతీయ టోర్నమెంట్‌ల ఆతిథ్య హక్కులు కోల్పోవడం వరకు, అవసరమైతే బోర్డు సభ్యత్వాన్ని కూడా నిలిపివేసే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేసింది. ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా కూడా కొలంబోకు వెళ్లి శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్షుడు షమ్మి సిల్వాను కలిశారు. షమ్మి సిల్వానే భారత్‌తో వరల్డ్‌కప్ మ్యాచ్ ఆడాలని పీసీబీ చైర్మన్ నక్వీకి ఈమెయిల్ పంపినట్లు సమాచారం. 'ఫోర్స్ మేజ్యూర్' నిబంధనను ఆధారంగా చూపిస్తూ భారత్‌తో టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్ ఆడకపోవడానికి పాకిస్థాన్ ప్రయత్నించడంపై ఐసీసీ ఇప్పటికే వివరణ కోరింది. ప్రభుత్వంపై బాధ్యత నెట్టివేసి పీసీబీ ఈ పరిస్థితి నుంచి తప్పించుకోవాలని ప్రయత్నించిందని ఐసీసీ అసంతృప్తి వ్యక్తం చేసింది. అయితే, తాజా సమాచారం ప్రకారం పీసీబీ చర్చల కోసం ఐసీసీని సంప్రదించడంతో కొంత ఆశ కనిపిస్తోంది. చివరకు ఆ 'మార్కీ క్లాష్' (భారత్ ? పాకిస్థాన్ మ్యాచ్) జరుగుతుందని ఒక ఐసీసీ డైరెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇటలీపై స్కాట్లాండ్ ఘన విజయం..

## జార్జ్ మున్సే సూపర్ ఇన్నింగ్స్



టీ20 ప్రపంచ కప్ ? 2026 లో భాగంగా సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులు చేసింది. 208 పరుగుల లక్ష్యఛేదనలో ఇటలీ.. 16.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. బెన్ మానెంటి (52), హెన్రీ మానెంటి (37), స్మట్స్ (22) మాత్రమే రాణించారు. స్కాట్లాండ్ బౌలర్లలో మైకేల్ లీస్క్ 4, మార్క్ వాట్ 2, బ్రాడ్ క్యూరీ, బ్రాడ్ వీల్, దేవిడ్సన్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. ఓపెనర్ జార్జ్ మున్సే (84) అద్భుతమైన హాఫ్ సెంచరీ చేశాడు. మరో ఓపెనర్ మైకేల్ జోన్స్ (37) పరుగులు రాబట్టాడు. ఈ జోడీ తొలి వికెట్‌కు 126 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. తర్వాత వచ్చిన బ్రాండన్ మెక్‌మిలన్ (41 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. రిచీ బెరింగ్టన్ (15) పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో మైకేల్ లీస్క్ (22) వరుసగా 4, 2, 4, 6, 6 బాదడంతో స్కోరు 200 దాటింది. ఇటలీ బౌలర్లలో అలీ హసన్, గ్రాంట్ స్టీవర్ట్, థామస్ డ్రాకా, స్మట్స్ తలో వికెట్ తీశారు.

# భారత్ తో పాక్ మ్యాచ్ ... మూడు కోరికలు కోరిన పిసిబి :

హైదరాబాద్: టి20 వరల్డ్ కప్‌లో భారత్‌తో తాము మ్యాచ్ ఆడబోమని పాక్ ప్రకటించిన నేపథ్యంలో పిసిబితో ఐసిసి చర్చలు జరుపుతోంది. భారత్‌తో పాక్ మ్యాచ్ నిర్వహించాలని ఐసిసి పట్టుదలతో ఉంది. లాహోర్‌లో పిసిబి చైర్మన్ మోసిన్ నక్వీ, ఐసిసి డిప్యూటీ చైర్మన్ ఇమ్రాన్ ఖవాజా, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు అమినుల్ ఇస్లాంలు ఐదు గంటల పాటు సుదీర్ఘ చర్చలు జరిపారు. ఐసిసి ముందు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మూడు డిమాండ్లు ఉంచినట్టు తెలుస్తోంది. మొదటిది బంగ్లాదేశ్ క్రికెట్ అభివృద్ధి కోసం ఐసిసి నుంచి మరిన్ని నిధులు మంజూరు చేయాలని, రెండోది టి20 వరల్డ్ కప్‌లో పాల్గొనని బంగ్లాదేశ్‌కు పార్టిసిపేషన్ ఫీజు ఇవ్వాలని, మూడోది భవిష్యత్‌లో బంగ్లాదేశ్‌కు ఐసిసి ఈవెంట్ ఆతిథ్య హక్కులు ఇవ్వాలని ఐసిసి ముందు పిసిబి డిమాండ్లు పెట్టినట్టు సమాచారం. ఇప్పటికే భారత్‌తో మ్యాచ్ ఆడే విషయంపై పాక్‌కు ఐసిసి 24 గంటలు డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తుది నిర్ణయం ప్రకటించే ముందు అదేశం ప్రభుత్వంతో చర్చలు జరుపనున్నారు. పిసిబి సభ్యులతో పాటు మోసిన్ నక్వీ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను కలిసే అవకాశం ఉంది. పాక్ మనసు మర్చుకొని మ్యాచ్ ఆడుతుందని ఐసిసి భావిస్తోంది. వరల్డ్ కప్ షెడ్యూల్ ప్రకారం భారత్-పాక్ మ్యాచ్ ఈ నెల 15న కొలంబోలో జరగాల్సి ఉంది. భద్రతా కారణాలతో భారత్‌తో తాము ఆడబోమని బంగ్లాదేశ్ ప్రకటించింది. దీంతో బంగ్లా ను వరల్డ్ కప్ నుంచి తొలగించి స్కాట్లాండ్‌కు ఐసిసి అవకాశం ఇచ్చింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా భారత్ మ్యాచ్‌ను పాక్ బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే.





# సినిమా






## ఎరుపులో దిశా పటానీ కళాత్మక భంగిమలు

బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ వరుస ఫోటోషూట్లు వెబ్ లో సునామీ సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. నిమిషాల్లోనే లక్షలాదిగా ఫాలోవర్స్ దిశా ప్రతి పోస్ట్ కి స్పందిస్తుంటారు. ఈసారి కూడా అదే రెస్పాన్స్. లోఫర్ బ్యూటీ తన అద్భుతమైన ఫోటోషూట్లతో ఇంటర్నెట్‌లో మరోసారి సెన్సేషన్ సృష్టించింది. ఈసారి ఎరుపు రంగు డిజైనర్ దుస్తుల్లో తాజా ఫోటోషూట్ ని పోస్ట్ చేసింది. తాజా ఫోటోలు అభిమానులను కట్టిపడేస్తున్నాయి. ముఖ్యంగా ఎరుపు రంగు ఫ్లోరల్ టాప్, హాఫ్ షోల్డర్ లుక్ తో మతులు చెడగొడుతోంది. ఇక ఈ టాప్ ని కవర్ చేస్తూ, ఒక ఎరుపు రంగు కాంబినేషన్ చీరను దిశా ఆసరాగా చుట్టుకుని కనిపించింది. ఇక మెడలో కాంబినేషన్ కెంపులు, రత్నాలు పొదిగిన బంగారు ఆభరణాన్ని ధరించింది. దీనికి తెల్లని ముత్యాల అల్లిక అదనపు ఆకర్షణగా మారింది. దిశా అందాన్ని పదింతలు ఎక్కువగా ఎలివేట్ చేసింది ఈ హారం. ఎంపిక చేసుకున్న కాస్ట్యూమ్ కి తగ్గట్టే దిశా ఫోజులు కూడా వేడి పుట్టిస్తున్నాయి. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా దూసుకెళుతోంది. పంజాబీ గాయకుడితో ప్రేమాయణం? గత కొంతకాలంగా దిశా పటానీ, ప్రముఖ పంజాబీ గాయకుడు తల్వీందర్ ఒకరితో ఒకరు ప్రేమలో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే డేటింగ్ నిజమేనా? అని ప్రశ్నిస్తే, ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తల్వీందర్ ఈ రూమర్లపై స్పందించారు. తామిద్దరం ప్రస్తుతం ఒకరినొకరు అర్థం చేసుకునే ప్రక్రియలో ఉన్నామని, ఇప్పుడే ఏమీ చెప్పలేనని పేర్కొన్నారు. ప్రతిరోజూ ప్రేమలో పడుతుంటాను.. ప్రస్తుతం కూడా ప్రేమలో ఉన్నాను! అని హింట్ ఇచ్చేసాడు. దీంతో దిశా పటానీతో అతడు ప్రేమలో ఉన్నానని అంగీకరించినట్టేనని అభిమానులు భావిస్తున్నారు. ఇటీవల కృతి సనన్ సోదరి నుపూర్ సనన్ వివాహ వేడుకలో దిశా- తల్వీందర్ జంటగా కనిపించారు. అంతేకాకుండా, ముంబైలో జరిగిన పలు ఈవెంట్లలో చేతులు పట్టుకుని నడుస్తూ కెమెరా కంటికి చిక్కారు. ఇప్పటివరకు దిశా దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. దిశా ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. షాహిద్ కపూర్ సరసన దిశా పటానీ ఓ రోమియో అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా ఫిబ్రవరి 13న విడుదల కానుంది. ఇందులో 'జూలీ' అనే పాత్రలో దిశా కనిపించనుంది. చాలా కాలంగా చిత్రీకరణ లేక ఆలస్యమైపోయిన వెల్ కం టు ది జంగిల్ (వెల్ కం ఫ్రాంఛైజీ చిత్రం) త్వరలో రావాల్సి ఉంది. ఇది భారీ మల్టీస్టారర్. అలాగే ఆవారాపన్ 2 సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అలాగే దిశా పటానీ హాలీవుడ్ లో ప్రవేశిస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. హోలిగార్డ్స్ సాగా- ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్ అనే ఇంగ్లీష్ సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో మెరవబోతోంది. కల్కి 2898 ఏడి తర్వాత టాలీవుడ్ లో దిశా తదుపరి సినిమా గురించి ఇంకా వివరాలు వెల్లడి కాలేదు. తమిళంలోను కంగువ తర్వాత తన ప్రాజెక్ట్ గురించి ఎలాంటి ప్రకటనలు లేవు.



## మెస్మరైజ్ చేస్తున్న భాగ్యశ్రీ!



కుర్రకారు క్రష్ గా మారిపోయిన భాగ్యశ్రీ బోర్సే ఈ మధ్యకాలంలో వరుస ప్రాజెక్టులలో బిజీగా మారుతూనే.. మరోవైపు తన అందాలతో ఎప్పటికప్పుడు లైమ్ లైట్ లో నిలుస్తోంది.. 1995 మే 6న మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జన్మించిన ఈమె.. మోడల్గా తన కెరీర్ మొదలుపెట్టి ఆ తర్వాతే సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. 'యారియన్ 2' అనే చిత్రం ద్వారా హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఈమె.. 2024లో హిందీ చిత్రమైన 'ఛాంపియన్' అనే సినిమాలో అతిథి పాత్ర పోషించి ప్రేక్షకులను పలకరించింది. 2024 లో హీరోయిన్గా ' మిస్టర్ బచ్చన్' సినిమాతో పూర్తిస్థాయి హీరోయిన్గా అవతరించి ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ం ఇకపోతే మిస్టర్ బచ్చన్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఉత్తమ మహిళ అరంగేట్రం కోసం సైమా అవార్డును కూడా దక్కించుకుంది. 2025లో గౌతం తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన కింగ్డమ్ సినిమాలో హీరోయిన్గా నటించి ఆకట్టుకున్న భాగ్యశ్రీ బోర్సే అదే ఏడాది రామ్ పోతినేని హీరోగా నటించిన ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాలో హీరోయిన్గా నటించింది. మహేష్ బాబు. పి దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ టీ- సిరీస్ సహకారంతో ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంటుంది అనుకున్నారు

## అక్కడా మీనాక్షి పాదం మోపుతోందా?



హర్యానా బ్యూటీ మీనాక్షి చౌదరి ప్రతిభకు తగ్గ అవకాశాలు అందుకోవడంలో వెనుకబడుతోంది. చిన్న సినిమాతో నటిగా ప్రయాణం మొదలు పెట్టిన అమ్మడు అనతి కాలంలో స్టార్ హీరోలకు ప్రమోట్ అయినా? ఇంకా ఆస్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. సెకెండ్ లీడ్స్ లోనే కంటున్యూ అవుతోంది. వెనుక వంద కోట్ల క్లబ్ లో చేరిన చిత్రం ఉన్నా? ఛాన్సులు అందుకోవడంలో వెనుకబడిందంటే? అదృష్టం కలిసి రాకనే అనాలి. ఇటీవలే విడుదలైన 'అనగనగా ఒక రాజు'తోనూ మంచి విజయాన్ని అందుకుంది. సంక్రాంతికి రిలీజ్ అయిన సినిమా విమర్శకుల ప్రశంస లందుకుంది. మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. కానీ అమ్మడి తాజా లైనప్ చూస్తే మాత్రం ఖాళీగానే ఉంది. ప్రస్తుతం చేతిలో ఉంది 'వృషకర్మ' ఒక్కటే. ఇందులో యువ సామ్రాట్ నాగచైతన్యకు జోడీగా నటిస్తోంది. ఈ చిత్రం మినహా కొత్త ప్రాజెక్టే ఏది చేతిలో లేదు. ఈ సినిమా విజయం సాధించినా? వెంటనే మరో సినిమాకు సైన్ చేసే గ్యారెంటీ కూడా కనిపిం చడం లేదు. ఇవన్నీ అమ్మడు ముందుగానే గెస్ చేసిందో ఏమోగానీ తాజాగా మీనాక్షి చౌదరి ఫోకస్ శాండిల్ వుడ్ పై మళ్లించినట్లు కనిపిస్తోంది. కన్నడ స్టార్ రక్షిత్ హీరోగా నటించనున్న సినిమాలో హీరోయిన్ ఛాన్స్ అందుకుందని వార్తలొస్తున్నాయి. కిరణ్. రాజ్. కె ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. గతంలో ఇద్దరి కాంబినేషన్ లో రిలీజ్ అయిన '777చార్లీ' భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. కన్నడలో మరో 100 కోట్లు రాబట్టిన చిత్రాల జాబితాలో చార్లీ నిలిచింది. ఈ నేపథ్యంలోనే రక్షిత్ తో మరోప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నాడు. ఇందులో హీరోయిన్ గా తొలుత కన్నడ నటినే తీసుకో వాలనుకున్నారు. కానీ మీనాక్షి చౌదరి ఆ పాత్రకు పర్ఫెక్ట్ గా సూటవ్వడంతో ఆమెని ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. మీనాక్షికి సరైన సమయంలో వస్తోన్న అవకాశం ఇది. ఇప్పటికే తెలుగు సహా తమిళ్ లో కూడా సినిమాలు చేసింది. కానీ కోలీవుడ్ లో కూడా బిజీ అవ్వలేదు. బాలీవుడ్ లో అదృష్టాన్ని ఆరంభంలోనే నిరూపించుకునే ప్రయత్నం చేసింది. 'అప్ స్టేర్స్' అనే చిత్రంతోనే చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. అటుపై బాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో టాలీవుడ్ పై దృష్టి పెట్టింది. ఇప్పుడిక్కాడా ప్రతికూల పరిస్థితులు ఏర్పడ టంతో? కన్నడ మార్కెట్ లోకి ఎంటర్ అవుతుంది. మరి అక్కడైనా కలిసొస్తుందా? లేదో చూడాలి. ప్రస్తుతం అన్ని చోట్ల హీరోయిన్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. ఎక్కడ అవకాశాలు వస్తే అక్కడికి జంప్ అవుతున్నారు. మడి కట్టుకుని కూర్చోకుండా పని చేస్తున్నారు. కానీ మీనాక్షి చౌదరి మాత్రం గ్లామర్ ఎలివేషన్లకు దూరంగా ఉంటుంది. అదే అమ్మడికి టాలీవుడ్ లో ప్రతికూలంగా మారింది.

## చైతూ స్ట్రాంగ్ ప్లాన్ ఇదేనా?



టాలీవుడ్ యంగ్ హీరో, యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య గురించి అందరికీ తెలిసిందే. నాగార్జున వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన చైతూ.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి వైవిధ్యమైన కాన్సెప్టులు ఎంచుకుంటూ.. డిఫరెంట్ స్టోరీలతో రూపొందే సినిమాలు చేస్తూ.. ఆకట్టుకుంటున్నారు. స్పెషల్ ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ చేసుకున్నారు. అయితే ప్రస్తుతం కెరీర్ లో 24వ మూవీగా వృష కర్మ చేస్తున్న నాగచైతన్య.. ల్యాండ్ మార్క్ 25వ మూవీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న వృష కర్మ షూటింగ్ చివరి దశలో ఉండగా.. నెక్స్ట్ మూవీపై చైతూ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఆ సినిమా ఎవరితో చేస్తారన్నది మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. కానీ సినీ వర్గాల్లో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే చైతూ 25వ మూవీ.. శివతన ల్యాండ్ మార్క్ మూవీ చేస్తారని కొన్ని నిర్వాణతో చేస్తారని ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. స్టోరీనిరోజుల పాటు ప్రచారం జరిగింది. ఏర్పాట్లు విన్నారని.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపించింది. అదేకూడా జరుగుతున్నాయని గుసగుసలు సమయంలో స్టార్ డైరెక్టర్ డైరెక్టర్ బోయపాటి శ్రీనుతో నాగచైతన్యవినిపించాయి




Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. "RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com